ప్రతి అక్షరం - ప్రజల పక్షం

# తెలంగాణ చేతనం

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ చేతనం తెలుగు దినపత్రిక తెలుగు రాష్ట్రాల్లో
(తెలంగాణ & ఆంధ్రప్రదేశ్)
ప్రజాదరణ పొందుతున్న
తెలంగాణ చేతనం తెలుగుదినపత్రికలో
పని చేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు,
మండల రిపోర్టర్లు, అడ్వటైస్‌మెంట్ స్టాఫ్ కావలెను.

సంప్రదించవలసిన నెంబర్స్
9010899869, 9885355955
Mail ID : telanganachethanam@gmail.com



తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 9 | 298 | ఎడిటర్ : శ్రీనివాస్ | గురువారం 22.05. 2025 | పేజీలు :8 | వెల: 5




## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన ముప్పు

కోదాడ –తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు పెను ప్రమాదం తప్పింది. వాతావరణ శాఖ అధికారుల సూచన మేరకు కోదాడలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. అయితే, మంత్రి ఉత్తమ్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ హుజూర్ నగర్ మండలం మేళ్ల చెరువులో ల్యాండ్ కావాల్సి ఉండగా.. మబ్బులు కమ్ముకోవడం, గాలివాన నేపథ్యంలో పైలట్ అప్రమత్తమయ్యారు. దీంతో, అత్యవసరంగా కోదాడలో ల్యాండ్ చేశారు. అనంతరం, మంత్రి ఉత్తమ్ కుమార్.. కోదాడ నుంచి హుజూర్ నగర్‌కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు

# మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి

బీజాపూర్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.

'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

**అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..**

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74



మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

## నక్సలిజంపై పోరాటంలో ఘన విజయమంటూ మోదీ పోస్ట్



దిల్లీ: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రధాని నరేంద్రమోదీ తాజాగా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా బలగాలను ప్రశంసించారు. "మీ అద్భుత విజయాన్ని చూసి గర్విస్తున్నా. మావోయిజం ముప్పును నిర్మూలించి.. ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ప్రధాని పేర్కొన్నారు. ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు ఎక్స్ వేదికగా అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. "నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని రాసుకొచ్చారు. మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని కరేగుట్ట పర్వతాల్లో 24 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. వీరిలో 16 మంది మహిళలు ఉన్నారు.

## గ్రామ పంచాయతీలకు భారీ ఊరట.. పెండింగ్ బిల్లులు క్లియర్ చేసిన సర్కార్

తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులను ఎట్టకేలకు సర్కారు మంజూరు చేసింది. ప్రధానంగా రూ.10 లక్షల లోపు బిల్లులు క్లియర్ చేసింది. ఇందుకోసం బుధవారం మొత్తంగా ఒకే రోజున రూ.153 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేసి నేటికీ బిల్లులు అందక ఇబ్బందులు మాజీ సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారు. వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు మొదలగు అనేక కార్యక్రమాలు విడతలుగా వారివారి సొంత డబ్బులతో చేపట్టారు. చాలా కష్టపడి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన సర్పంచుల బిల్లుల చెల్లింపుల్లో గత ప్రభుత్వం జాప్యం చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే పెండింగ్ బిల్లుల విషయమై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు అందించినా కాగితాలకే పరిమితమం అయ్యాయి. గత ప్రభుత్వం హయంలో గ్రామ పంచాయతీలకు భారీ మొత్తంలో నిధులు పెండింగ్‌లో పెట్టింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 9990 బిల్లులు ఒకే రోజున క్లియర్?చేసింది. 2024 ఆగస్టు వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లుల నిధులకు ప్రాధాన్యం ఇచ్చింది. ఇందుకు గాను ఒకే విడతలో రూ.10 లక్షల లోపు బిల్లులను సర్కారు చెల్లించింది. వీటితో పాటుగా ఎస్డీఎఫ్ (ప్రత్యేక అభివృద్ధి నిధి) కింద చేపట్టిన వివిధ పనులకు రూ.85 కోట్లను సైతం విడుదల చేసింది.

## ఇక్కడొక్కచోటే కాదు.. తెలంగాణ మొత్తం ఇదే దుస్థితి: హరీష్ రావు ఆసక్తికర ట్వీట్



తెలంగాణలోని పలు ప్రాంతాల్లో బుధవారం మధ్యాహ్నం అకాల వర్షం కురిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల రైతులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం నీటితో తడిసిముద్దయ్యాయి. ఈ పరిస్థితిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావ స్పందించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ మేరకు నెట్టింట్ ట్వీట్ పెట్టారు. 'అకాల వర్షాలకు అన్నదాత ఆగమైతుంటే, ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీళ్ల పాలైతే, పట్టించుకోవాల్సిన ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు. కామారెడ్డి జిల్లా, బీబీపేట్ మండలం, యాడారం గ్రామ రైతుల పరిస్థితి మాత్రమే కాదు.. దాదాపు రాష్ట్రమంతా ఇదే దుస్థితి నెలకొంది. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, రైతుల బతుకులు కాపాడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరుతున్నాం' అని హరీష్ రావు ఎక్స్‌లో పేర్కొన్నారు.

## రేవంత్ ది కమిషన్ , కమీషన్స్ ప్రభుత్వం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సమస్యలను గాలికి వదిలి నోటీస్‌లు ఇస్తున్నారని రేవంత్ సర్కార్ పై ఫైర్ అయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని అన్నారు. ప్రజాపాలన కాస్త కమీషన్ల పాలనగా మారిందన్నారు. చట్టాల మీద విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులిచ్చినా హామీల అమలుపై ప్రభుత్వాన్ని వదలమని అన్నారు. ఇదంతా కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమని కేటీఆర్ మండిపడ్డారు.

నల్లగొండలో నేడ కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్ ఎల్ బిసి టన్నెల్ కూలి, 8 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు%ా% అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది రేవంత్ సర్కార్ కు లేకపోయిందన్నారు%ా% మీ కమిషన్‌ల అరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారని మండిపడ్డారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇదన్నారు. ప్రజల సమస్యలపై కాకుండా పచ్చినాటకంపై దృష్టి ఉంచి, కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొడుతున్నారన్నారు కెటిఆర్.. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు అని అన్నారు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కమిషన్ లు, కమీషన్ల ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.

# రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమే

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్? గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు . రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు.

**గాంధీ కుటుంబం త్యాగాలను తిరస్కరించలేరు..**

రాజీవ్?గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్? అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు. సచివాలయం దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఇదివరకు ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు. ఈ విమర్శలను తీవ్రంగా ఖండించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారంటూ.. గాంధీ కుటుంబ చరిత్రను గుర్తు చేశారు. "సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. కానీ, దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం గొప్పతనాన్ని ఎవరూ తిరస్కరించలేరు" అన్నారు.

అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని%ా% అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గారు మోడీ.

రాహుల్ గాంధీనీ నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు.. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.. అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.. మీ గొప్పలు చెప్పుకోండి.. మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకో.. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు.. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు.. వాళ్ళ గురించి ఏం మాట్లాడం.. దేశం ఇప్పుడు.. ఇందిరా గాంధీ%ా% రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు.. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిషన్ విచారణకు హాజరవుతాః ఈటల



హైదరాబాద్ – కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిషన్ నుంచి వచ్చే నోటీసులకు భయపడబోనని, కేసీఆర్ హయాంలో జరిగిన విషయాలను అవసరమైతే వెల్లడిస్తానని ఆయన తెలిపారు. తనకు ఇంకా కమిషన్ నుంచి అధికారికంగా ఎలాంటి నోటీసులు అందలేదని, ఒకవేళ వస్తే పార్టీ అనుమతి తీసుకుని తప్పకుండా స్పందిస్తానని ఈటల తెలిపారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, వాటి పర్యవసానాల గురించి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసి ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరినవారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించి ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తనతో పాటు మంత్రులుగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కడియం శ్రీహరి వంటి నేతలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, వారికి అప్పటి పరిస్థితులు తెలియవా అని ఈటల ప్రశ్నించారు. తాను ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఆ శాఖ కార్యదర్శిగా పనిచేసిన రామకృష్ణారావే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్‌తో విభేదించడానికి అందరూ జంకుతున్న రోజుల్లోనే తాను ఆరు నెలల పాటు ఎలా పోరాటం చేశానో తెలంగాణ సమాజం మొత్తం చూసిందని, కాబట్టి ఇలాంటి నోటీసులకు తాను భయపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన ఒక మంత్రివర్గ ఉపసంఘంలో తాను, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి, హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి సభ్యులుగా ఉన్నామని, ఆ కమిటీ కొనసాగుతుండగానే తెరవెనుక ఏం జరిగిందో త్వరలోనే మీడియాకు వెల్లడిస్తానని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంజినీర్లే, ముఖ్యమంత్రి చెప్పినట్లుగానే ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టామని చెబుతున్నప్పుడు, ఇక మంత్రుల నిర్ణయాలపై ఏం విచారణ చేస్తారని ఈటల నిలదీశారు. తనకు నోటీసులు ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభాసుపాలవుతారని ఆయన వ్యాఖ్యానించారు. విచారణ కమిషన్ గడువును పదేపదే ఎందుకు పొడిగిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కమిషన్‌ను నిజంగా ప్రజల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేశారా, లేక రాజకీయ బ్లాక్‌మెయిల్ కోసం వాడుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు.



## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం కురుస్తోంది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

# ఎగిసిన భారత వాణిజ్య లోటు



న్యూఢిల్లీ: ప్రపంచ మార్కెట్లో భారత సరుకులకు డిమాండ్ తగ్గు తోంది. మరోవైపు దేశ దిగుమతులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయి. దీంతో భారత వాణిజ్య లోటు ఎగిసి పడుతోంది. ప్రస్తుత ఏడాది ఏప్రిల్లో సరుకుల వాణిజ్య లోటు 19.1 బిలియన్ డాలర్లకు చేరిందని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ బర్త్వాల్ తెలిపారు. ఇంతక్రితం మార్చిలో 15.6 బిలియన్ డాలర్ల వాణిజ్యలోటు చోటుచేసుకుంది. కాగా.. గడిచిన ఏప్రిల్లో భారత ఎగుమతులు కేవలం 1.06 శాతం పెరిగి 34.99 బిలియన్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 34.62 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో 49.06 బిలియన్లుగా ఉన్న దిగుమతులు మాత్రం.. 2024 ఏప్రిల్లో మాత్రం 10 శాతం ఎగిసి 54.09 బిలియన్లకు చేరాయని ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. 'కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ గణంకాలు బాగున్నాయి. ఏడాది మొత్తం ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం.'

అని భర్త్వాల్ పేర్కొన్నారు. 2024 మార్చిలో ఎగుమతులు స్వల్పంగా తగ్గి 41.68 బిలియన్లుగా నమోదయ్యాయి. పసిడి దిగుమతులు రెట్టింపు.. పసిడి ధరలు ఎగిసిపడుతున్నప్పటికీ.. ఆ లోహం దిగుమతులు అమాంతం పెరిగాయి. గడిచిన నెలలో బంగారం దిగుమతులు రెట్టింపు అయ్యాయి. 2024 మార్చిలో 1.53 బిలియన్ డాలర్ల పసిడి దిగుమతులు నమోదు కాగా.. ఏప్రిల్లో 3.11 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మార్చిలో 17.23 బిలియన్లుగా ఉన్న చమురు దిగుమతులు.. ఏప్రిల్లో 16.46 బిలియన్లుగా నమోదయ్యాయి.

బంగారం దిగుమతులు పెరగడం పొరపాటేమీ కాదని.. సగటు ట్రెండ్తో సరిపోతుందని వాణిజ్య కార్యదర్శి బార్త్వాల్ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ వైరుధ్యాల మధ్య అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడం సాధారణమేనని అన్నారు. ముఖ్యంగా అనిశ్చితులకు ప్రతిస్పందనగా ప్రపంచవ్యాప్తంగా అనేక సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నా యని తెలిపారు.

మార్చితో ముగిసిన ఏడాదిలో భారత విదేశీ మారకం నిల్వల్లో బంగారం వాటా 8.15 శాతానికి చేరింది. సెప్టెంబర్లో పసిడి వాటా 7.37శాతంగా ఉంది. కాగా..భారత సర్వీసు ఎగుమతులు 29.57 బిలియన్లుగా, దిగుమతులు 16.97 బిలియన్లుగా నమోదయ్యాయి. మార్చిలో సర్వీసు సెక్టార్ ఎగుమతులు 15.84 బిలియన్ డాలర్లుగా ఉండగా.. దిగుమతులు 15.84 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి

## క్లీన్ ఎనర్జీలో పెట్టుబడులకు
# అపార అవకాశాలు

భారతదేశం 2030 నాటికి పునరుత్పాదక, గ్రీన్ హైడ్రోజన్, ఈవీ వంటి క్లీన్ ఎనర్జీ వాల్యూ చైన్లో 500 బిలియన్ల డాలర్ల విలువైన భారీ పెట్టుబడి అవకాశాలను అందిస్తుం దని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇండోపసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ప్రొస్పెరిటీ (ఐపీఈఫ్) క్లీన్ ఎకానమీ ఇన్వెస్టర్ ఫోరమ్ రెండు రోజుల సమావేశం కోసం సింగపూర్ వచ్చిన కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ ఈ విషయాన్ని తెలిపారు. ప్రపంచ పెట్టుబడిదారులను, కీలక లీడర్లను ఒకే తాటిపైకి తీసుకొచ్చిన ఏకైక వేదికగా ఫోరమ్? నిలిచిందని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్థిరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో ? కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. భారతదేశంలో సులభంగా వ్యాపారం చేయడం గురించి తీసుకొచ్చిన కీలక సంస్కరణల గురించి వివరించారు. ప్రారంభమైన సమావేశం, స్థిరమైన మౌలిక సదుపాయాలు, వాతావరణ సాంకేతికత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులలో పెట్టుబడులను సమీకరించడానికి ఈ ప్రాంతంలోని పెట్టుబడిదారులు, క్లీన్ ఎకానమీ కంపెనీలు స్టార్టప్‌లను ఒకచోట చేర్చింది. 14 మంది సభ్యుల ఐపీఈఎఫ్ బ్లాక్‌ని యూఎస్, ఇండోపసిఫిక్ ప్రాంతంలోని ఇతర భాగస్వామ్య దేశాలు సంయుక్తంగా మే 23, 2022న టోక్యోలో ప్రారంభించాయి. ఆస్ట్రేలియా, బ్రూనై దారుస్సలాం, ఫిజీ, ఇండియా, ఇండోనేషియా, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మలేషియా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్, అమెరికా, వియత్నాం ఈ కూటమిలో సభ్యులుగా ఉన్నాయి.



రెండు రోజుల ఈవెంట్‌లో ఆర్థిక సంస్థలు, అభివృద్ధి బ్యాంకులు, వెంచర్ క్యాపిటల్ ఫండ్‌లు, ప్రాజెక్ట్ యజమానులు, వ్యాపారవేత్తలు, ఐపీఈఎఫ్ భాగస్వాములు, ప్రభుత్వ ఏజెన్సీల నుంచి 300 మందికి పైగా పాల్గొన్నారు. ఫోరమ్ ఫలితంగా ఇండోపసిఫిక్‌లో స్థిరమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం 23 బిలియన్ల డాలర్ల పెట్టుబడి అవకాశాలు లభించాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. భారతదేశం నుంచి జపాన్‌కు 200 కేటీపీ (సంవత్సరానికి కిలోటన్నులు) గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి, ఎగుమతి కోసం సెంబ్‌కార్ప్ గ్రీన్ హైడ్రోజన్ ఇండియా, క్యుషు ఎలక్ట్రిక్ సోజిట్జ్ మధ్య ఒప్పందంపై సంతకం కూడా ఈ కార్యక్రమంలో జరిగింది.

## శాంసంగ్‌ను దాటేసిన
# టాప్ లోకి దూసుకొచ్చిన వివో..



దేశీయంగా వరుసగా మూడో త్రైమాసికంలోనూ స్మార్ట్ ఫోన్లు.. అందునా 5జీ సామర్థ్యం గల స్మార్ట్ ఫోన్ల విక్రయాలు పెరిగాయి. 2024 తొలి త్రైమాసికంలో అత్యధిక ఫోన్లను విక్రయించిన బ్రాండ్‌గా చైనాకు చెందిన వివో నిలిచింది. ఇంతకుముందు టాప్‌లో కొనసాగిన శాంసంగ్‌ను దాటేసి వివో ముందుకు వచ్చిందని ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) వరల్డ్ వైడ్ క్వార్టర్లీ మొబైల్ ఫోన్ ట్రాకర్ నివేదిక వెల్లడించింది. మోటరోలా తీసుకొచ్చిన చౌక స్మార్ట్ ఫోన్.. మార్చి త్రైమాసికంలో స్మార్ట్ ఫోన్ల విక్రయాలు పెరగడానికి కారణమైంది. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ 'ఐ-ఫోన్' విక్రయాలు 19 శాతం పుంజుకుంటే, శాంసంగ్ కొత్త మోడల్ స్మార్ట్ ఫోన్లను మార్కెట్లోకి తెచ్చినా.. తనదైన ముద్ర వేయలేకపోయింది.

2024 మార్చి త్రైమాసికంలో భారత్‌లో స్మార్ట్ ఫోన్ల విక్రయాలు 11 శాతం పెరిగి 3.4 కోట్లకు చేరాయి. కొత్త స్మార్ట్ ఫోన్ల ఆవిష్కరణ, ప్రమోషనల్ ఆఫర్ల పెరుగుదల, మైక్రో ఫైనాన్సింగ్ స్కీంలతో మార్చి త్రైమాసికంలో స్మార్ట్ ఫోన్ల విక్రయాలు పుంజుకున్నాయి.ఆఫ్ లైన్, ఆన్ లైన్ చానల్స్‌లో విక్రయాలతో మార్చి త్రైమాసికంలో దేశీయ మార్కెట్లో వివో వాటా 16.2 శాతం, శాంసంగ్ 13.3 శాతం కలిగి ఉన్నాయి. గతేడాది మార్చి త్రైమాసికంలో 2.4 శాతం మార్కెట్ వాటా కలిగిన మోటరోలా ఈ ఏడాది 110 శాతం గ్రోత్‌తో 4.6 శాతానికి చేరుకున్నది. పోకో, వివోలతోపాటు లెనోవో సొంత బ్రాండ్ కలుపుకుంటే ఆన్ లైన్ చానెళ్లలో ఫోన్ విక్రయాల్లో మొత్తం 65 శాతం వాటా కలిగి ఉన్నాయి. సగటున భారత్ ఫోన్ల విక్రయాల్లో ఐ-ఫోన్15, ఐ-ఫోన్ 14 ఫోన్లు 56 శాతం వాటా కలిగి ఉన్నాయి.

# వడ్డీ రేట్లు యథాతథం: ఆర్‌బిఐ





అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కోరుకుంటున్న రుణ గ్రహీతలకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మరోసారి నిరాశనే మిగిల్చింది. వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. గతంలో 2023 ఫిబ్రవరిలో చివరిసారి రెపో రేటును మార్చింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ మానిటరింగ్ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాతో మాట్లాడుతూ.. రెపో రేటు 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రెపో రేటును యథాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపిసి సభ్యుల్లో నలుగురు అనుకూలంగా ఓటు వేశారన్నారు. ఆర్‌బిఐ 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి మధ్య వరుసగా వడ్డీ రేట్లను పెంచింది.

ఆరు సార్లలో 2.50 బేసిస్ పాయింట్లు లేదా 2.50 శాతం పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో వడ్డీ, వాయిదా చెల్లింపులు ఎక్కువై రుణాలు భారం అయ్యాయి. ఈ క్రమంలోనే అనేక మంది గృహ, వాహన, వ్యక్తిగత రుణ గ్రహీతలు ఇకనైనా వడ్డీ రేట్లలో తగ్గుదల ఉండొచ్చని ప్రతీ సారి ఆశించిన వారికి భంగపాటే జరుగుతోంది.

## రోగనిరోధకతను
# పటిష్టపరిచే చిట్కాలు..

చలికాలం వస్తే దానితోపాటో అనేక వ్యాధులు కూడా వస్తాయి. జలుబు, ముక్కు కారడం నుంచి గ్యాస్-హార్ట్ బర్న్ వరక పలు వ్యాధులు వెంటాడుతాయి. చలికాలంలో శ్వాసకోశ సమస్యలు, న్యుమోనియా వంటి సమస్యలు కూడా పెరుగుతాయి. చలికాలం అయినప్పటికీ దోమల బెడద తక్కువేమీ కాదు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులు దేశ వ్యాప్తంగా ఇంకా ప్రబలుతూనే ఉన్నాయి. మరోవైపు కోవిడ్ కూడా మళ్లీ విజృంభిస్తోంది. కోవిడ్ కేసులు పలు చోట్ల నమోదవుతూనే ఉన్నాయి. అందుకే చలికాలంలో జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. ఈ కాలంలో నీళ్లు పుష్కలంగా తాగాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. అదే విధంగా ముఖానికి మాస్క్ కూడా ధరించాలి. మన చుట్టూ ఉన్న కొన్ని వాతావరణ పరిస్థితులు మన రోగనిరోధక శక్తిపై ప్రభావం చూపుతాయి. రోగనిరోధకతను పెంచడంలో వెల్లుల్లి ప్రభావవంతంగా పనిచేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు వెల్లులి చాలా మంచిది. 150 నీటిలో 3-5 గ్రాముల వెల్లుల్లి పొడిని కలిపి ఒక నిమిషం పాటు మూత పెట్టకుండా మరగనివ్వాలి. తర్వాత గ్యాస్ ఆఫ్ చేసి 2 నిమిషాలు మూతపెట్టాలి. కొద్దిగా చల్లగా ఉన్నప్పుడు ఈ నీటిని కొద్దికొద్దిగా తాగాలి. ఇలా ప్రతి రోజూ తాగడవ వల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్ సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఈ జలుబుతో వచ్చే ఇతర వ్యాధులతో ఇది పోరాడుతుంది. పాలతో ఎలాంటి సమస్య లేని వారు.. ఒక గ్లాసుడు పాలలో ఈ పొడిని ఒక స్పూన్ వేసి మరిగించాలి. పెద్ద మంట మీద ఒక నిమిషం మరగనివ్వాలి. ఆ తర్వాత స్టౌవ్ ఆఫ్ చేసి 2 నిమిషాలు మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నెమ్మదిగా సిప్ చేయాలి. దీంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పాలకూర శరీరానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీనిలో ఫోలేట్ ఉంటుంది. ఇది




శరీరంలో కొత్త కణాలు ఏర్పడటానికి సహాయపడుతుంది. దానితో పాటు ఫైబర్, ఐరన్, విటమిన్ సి శరీరాన్ని అన్ని వైపుల నుంచి ఆరోగ్యంగా ఉంచుతుంది. అందుకే ఈ చలికాలంలో పాలకూరను క్రమం తప్పకుండా తినడం మర్చిపోకూడదు. పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తెల్ల రక్త కణాలను చురుకుగా ఉంచుతుంది. ఇందులో సెలీనియం అనే మిలనర్స్ ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి, రిబోఫ్లావిన్, నిసిన్ కూడా ఉంటాయి. కాబట్టి ఈ కాలంలో పుట్టగొడుగులు రెగ్యులర్ గా తినడం మర్చిపోకూడదు. అర చెంచా ఉసిరి పొడిని ఒక చెంచా తేనెతో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తినాలి. ఇది రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. చలికాలంలో ప్రతిరోజూ ఉదయం ఉసిరి రసం లేదా పొడిని తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. త్రిఫల చూర్ణాన్ని చూర్ణం చేసి గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగినా మంచిది.

# బిజెపికి తలసరి ఆదాయం దెబ్బ!

ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని.. అభివృద్ధిలో వెనక్కి తిరిగి చూసేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ పదేపదే చేసిన ప్రకటనలు అల్పాదాయం కలిగిన ప్రాంతాల్లో ఆ పార్టీకి సెగ పెట్టాయి. తలసరి ఆదాయాలు తగ్గిన రాష్ట్రాల్లో బిజెపికి భారీగా ఓట్లు తగ్గాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో చాలా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో బిజెపి ఓట్ల శాతానికి గండి పడింది. 2019 లోక్‌సభ ఎన్నికల నుండి తలసరి ఆదాయంలో తక్కువ వృద్ధి రేటును కలిగి ఉన్న ప్రాంతాల్లో బిజెపికి నష్టం జరిగిందని ఆంగ్ల మీడియాలో రిపోర్టులు వచ్చాయి. భారత ఎన్నికల సంఘం డేటా, రాష్ట్రాల నుండి తలసరి నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (ఎన్ఎస్‌డిపి) డేటాతో పోల్చినప్పుడు పలు ఆశ్చర్యకర అంశాలు వెల్లడయ్యాయి. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపి పోటీ చేసిన చోట ఆ పార్టీకి తొమ్మిది శాతంఓట్లు తగ్గాయి. ముఖ్యంగా బిహార్, మహారాష్ట్ర, జార?ండ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, చండీఘడ్, కేరళ, సిక్కిం, అండమాన్ అండ్ నికోబర్ ఐలాండ్‌లో ఇది స్పష్టంగా కనబడింది. ప్రతీ ఏడాది తలసరి ఆదాయం పెరుగుదల ఆధారంగా మూడు భాగాలుగా విభజించగా.. ఇందులో 2శాతం లోపు, మధ్యస్థంగా 2.1-4 శాతం, 4 శాతం ఎగువన నమోదయిన రాష్ట్రాలను పరిశీలనకు తీసుకున్నారు. కాగా కొన్ని రాష్ట్రాలు 2023-24కు సంబంధించిన ఎన్ఎస్‌డిపిని లెక్కించలేదు. కాగా 2018-19 నుంచి 2022-23 నాటి తలసరి ఆదాయాలను విశ్లేషించగా.. తక్కువ ఆదాయాలు కలిగిన చోట బిజెపికి భారీ నష్టమే జరిగింది. తలసరి ఆదాయం 2 శాతం దిగువన ఉన్న హర్యానాలో బిజెపికి ఓటింగ్ 12.1 శాతం తగ్గింది. జారండ్‌లో 7 శాతం, ఉత్తరాఖండ్‌లో 4.9 శాతం, బిహార్‌లో 3.6 శాతం, ఢిల్లీలో 2.5 శాతం, మహారాష్ట్రలో 1.6 శాతం చొప్పున బిజెపి ఓట్లకు ఎసరు పడింది. కాగా 2.1-4 శాతం మధ్య



తలసరి ఆదాయం పెరిగిన తెలంగాణలో 15.4 శాతం, పంజాబ్‌లో 8.9శాతం, మిజోరంలో 1శాతం చొప్పున ఓట్లు పెరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో 1.9 శాతం, ఉత్తర ప్రదేశ్‌లో 8.6 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో 13.3 శాతం చొప్పున ఓట్లు తగ్గాయి. తలసరి ఆదాయం 4 శాతం ఎగువన పెరిగిన ఆంధ్రప్రదేశ్‌లో 10.3 శాతం, తమిళనాడులో 7.6 శాతం, ఒడిస్సాలో 6.4 శాతం చొప్పున ఓట్లు పెరగ్గా..

గుజరాత్‌లో 1.2 శాతం, కర్నాటకలో 5.6 శాతం, రాజస్థాన్‌లో 9.9 శాతం, అరుణచల్ ప్రదేశ్‌లో 10 శాతం చొప్పున తగ్గాయి. తలసరి ఎన్ఎస్‌డిపి వృద్ధి రేటు 4 శాతానికి పైగా ఉన్న తొమ్మిది రాష్ట్రాల్లో ఓట్ల వాటా పెరిగింది. గుజరాత్, రాజస్థాన్, కర్నాటక, అరుణాచల్ ప్రదేశ్, వాటి తలసరి ఆదాయంలో అధిక వద్ధి రేటు ఉన్నప్పటికీ బిజెపి ఓట్ల వాటాలో తగ్గుదల కనిపించింది. స్థూలంగా ఆర్థికంగా వెనుకబడిన లేదా గడిచిన ఐదేళ్లలో తలసరి ఆదాయాలు అంతంత మాత్రమే పెరిగిన చోట బిజెపికి గట్టి దెబ్బనే తగిలిందని స్పష్టమవుతోంది.

## కుంకుమ పువ్వు తింటే పిల్లలు
## తెల్లగా పుట్టరు.. అయినా ఎందుకు తినాలి?



గర్భంతో ఉన్నప్పుడు కుంకుమ పువ్వు తింటే పిల్లలు తెల్లగా పుడుతారని అంటారు పెద్దలు. కానీ ఇదంతా అపోహ అని.. శిశువు చర్మం రంగును మార్చే గుణాలు ఇందులో లేవని చెప్తారు నిపుణులు. పుట్టబోయే బిడ్డ కలర్ తల్లిదండ్రుల జీన్స్ పై ఆధారపడుతుందని వివరిస్తారు. అయినా సరే పెగ్నెన్సీ సమయంలో వైద్యులు సాఫ్రాన్ తీసుకోవాలని సలహా ఇస్తారు. ఎందుకు? ఏంటి? అనే విషయాలు తెలుసుకుందాం. 1. కుంకుమ పువ్వులో యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధి గా ఉంటాయి. ఇవి తల్లి, బిడ్డ పూర్తి సంరక్షణకు సాయపడతాయి. ఈ సమయంలో మదర్ వాపుతో బాధపడుతున్నట్లయితే ఉపశమనం కలిగిస్తుంది. 2. కుంకుమ పువ్వు మలబద్ధకాన్ని నివారిస్తుంది. సాధా రణంగా గర్భిణులు ఈ సమయంలో ఈ సమస్యతో బాధపడుతుంటారు. పాలు లేదా గంజిలో దీన్ని కలుపుకుని తీసుకున్నట్లయితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీర్ణ సమస్యల నుంచి రిలీఫ్ అవుతారు. 3. ఈ సమయంలో మానసిక ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటుంది. కాబట్టి యాంటీ డిప్రెసెంట్ లక్షణాలు కలిగిన కుంకుమ పువ్వు మానసిక కల్లోలాన్ని నివారించి ప్రశాంతతను ఇవ్వడంలో హెల్ప్ చేస్తుందని చెప్తున్నారు నిపుణులు.4. మొదటి మూడు నెలల్లో వచ్చే ప్రధాన సమ స్యలలో మార్నింగ్ సిక్‌నెస్ ఒకటి. కాగా ఒక మోస్తరు పరిమాణంలో కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ఆ ఫీలింగ్ తగ్గుతుంది. వికారం నుంచి ఉపశమనం లభిస్తుంది.

# పెరుగుతున్న దేశీయ విమాన ప్రయాణికులు

దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య వార్షిక ప్రాతిపదికన 5.1 శాతం పెరిగింది. మే నెలలో దేశీయ ప్రయాణికుల సంఖ్య 13.89 కోట్లుగా నమోదైంది. ఇది కోవిడ్ ముందు స్థాయి కంటే ఇది14 శాతం ఎక్కువని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తెలిపింది. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికుల ట్రాఫిక్‌కూడా స్థిరంగా పెరుగుతోందని, ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతుందని తెలిపింది. మే నెలలో విమానయాన సంస్థల సామర్థ్యం గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే 6 శాతం పెరిగిందని, ఏప్రిల్ కంటే ఇది 2 శాతం అధికగమని తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయాన ప్రయాణికుల సంఖ్య 15.4 కోట్లుగా ఉన్నట్లు ఇక్రా తెలిపింది. అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 13 శాతం ఎక్కువ. కోవిడ్ కంటే ముందు దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 14.2 కోట్లుగా ఉంది. ఈ సంఖ్యను ప్రస్తుతం విమా నయాన సంస్థలు అధికమించాయి. భారత్ నుంచి అంతర్జాతీయ ప్రయాణికులు 2023-24లో 2.96 కోట్లుగా ఉన్నారు. అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 24 శాతం ఎక్కువ. కోవిడ్ కాలం ముందు కంటే ప్రస్తుతం టికెట్ ధరలు పెరిగాయని తెలిపింది. విమానయాన సంస్థల నిర్వహణలో విమాన ఇంధనం ఏటీఎఫ్ ధరలు ఎయిర్ క్రాఫ్ట్ లీజ్ చెల్లింపులు, ఇంజిన్, విమానాల నిర్వహణ వ్యయాలు 45-60 శాతం వరకు ఉంటాయని ఇక్రా తెలిపింది. సంఖ్య 15.4 కోట్లుగా ఉన్నట్లు ఇక్రా తెలిపింది. అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 13 శాతం ఎక్కువ. కోవిడ్ కంటే ముందు దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 14.2 కోట్లుగా ఉంది. ఈ సంఖ్యను ప్రస్తుతం విమానయాన సంస్థలు అధికమించాయి. భారత్ నుంచి అంతర్జాతీయ ప్రయాణికులు 2023-24లో 2.96 కోట్లుగా ఉన్నారు. అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 24 శాతం ఎక్కువ. కోవిడ్ కాలం ముందు కంటే ప్రస్తుతం టికెట్ ధరలు




పెరిగాయని తెలిపింది. విమానయాన సంస్థల నిర్వహణలో విమాన ఇంధనం ఏటీఎఫ్ విమానయాన ఇండస్ట్రీ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 170-175 బిలియన్ డాలర్ల నష్టాన్ని ఎదుర్కొన్నాయి. విమాన ఇంధన ధరలు, డాలర్‌తో రూపాయి మారకం విలువ తగ్గం మూలంగా ఎక్కువ నష్టాలు నమోదైనట్లు తెలిపింది. చాలా విమానయాన సంస్థల రుణాలు డాలర్ టర్మ్‌లో ఉంటున్నాయి. దీని వల్ల రూపాయి విలువతగ్గితే రుణ భారం పెరుగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మాదిరిగానే 2024-25 ఆర్థిక సంవత్సరంలో విమానయాన సంస్థలు 30-40 బిలియన్ డాలర్ల నికర నష్టాన్ని నమోదు చేసే అవకాశం ఉందని ఇక్రా అంచనా వేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేసిన నికర నష్టం 70-175 బిలయన్ డాలర్లతో పోల్చితే ఇది చాలా తక్కువని ఇక్రా తెలిపింది. విమాన ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడంతోనే విమాన యాన సంస్థల నష్టాలు కూడా అదే స్థాయిలో తగ్గుతున్నాయని పేర్కొంది.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన కాంగ్రెస్ నేతలు

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు
- లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందజేస్తాం
- కాంగ్రెస్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు

పుట్నాల శ్రీనివాస్ యాదవ్

కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని అర్హులైన ఇల్లు లేని పేదలు బడుగు వర్గాలు ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో చైతన్య స్కూల్ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి పునాదుల నిర్మాణం ప్రారంభించారు. మహమ్మద్ సర్దార్ ఇంటికి పునాదుల నిర్మాణానికి ముగ్గు పోసి నిర్మాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓబిసి ఎల్ జిల్లా అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో అర్హులైన లబ్ధిదారులకు మహిళలందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశామని, మంజూరు అయినా లబ్ధిదారులకు



పునాదుల నిర్మాణం పనులు ప్రారంభించామని పనులు ప్రారంభించిన లబ్ధిదారులందరికి సకాలంలో హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా బిల్లులు అందజేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ పనులు ప్రారంభించుకోవాలని కామారెడ్డి జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్ కోరారు. కామారెడ్డి నియోజకవర్గానికి 3,500 మొదటి విడత మంజూరు చేశారని పట్టణానికి మరికొన్ని నఇండ్ల మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషి చేస్తున్నారని అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఒక్క ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులు, ఎస్సీ ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు పుట్నాల శ్రీనివాస తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అందజేస్తున్న ఐదు లక్షల రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని పూర్తి సబ్సిడీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు షబ్బీర్ అలీ కాంగ్రెస్ ఆఫీసులో సంప్రదించాలని, మంజూరు పత్రాలు వచ్చిన లబ్ధిదారులు పునాదుల నిర్మాణం పనులు ప్రారంభించుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న ప్రతివారికి జాప్య%శీ% లేకుండా సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిధులు సకాలంలో అందజేస్తామని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జమీల్, మహమ్మద్, హైమద్, మిర్చి మామ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పోలీసులకు సహకరించాలి: మేడిపల్లి సీఐ




మేడిపల్లి, మే 21 (తెలంగాణ చేతనం)

ప్రజలు పోలీసులకు సహకారం అందిస్తే ప్రమాద నివారణ చర్యలు సులభతరం అవుతుందని... తమ చుట్టూ ప్రదేశాలలో అనుమానాస్పద వస్తువులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని... నిరంతరం డయల్ 100 లో అందుబాటులో ఉంటామని తెలియజేశారు మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి. ఈ మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాంబు డిస్పోజల్ టీం డాగ్ తో కలిసి ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించి అవగాహన కల్పించారు. హెూటల్స్, షాపింగ్ మాల్స్, బస్ షెల్టర్ ల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులతో కూడా సిబ్బంది పాల్గొన్నారు.

## ద్వారక నగర్ ఫేస్ 1లో కబ్జాలను అరికట్టండి

**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు వినతిపత్రం అందజేసిన ద్వారకా నగర్ ఫేస్ 1 కాలనీవాసులు**



బోడుప్పల్, మే 21 (తెలంగాణ చేతనం)

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ ద్వారక నగర్ ఫేస్ 1 పరిధిలో 60 గజాల స్థలం కబ్జాకు గురవుతుందని వెంటనే సంరక్షించాలని కోరారు ద్వారక నగర్ ఫేస్ 1 కాలనీవాసులు. ఈ మేరకు వినతిపత్రంలో పలు అంశాలు పేర్కొంటూ లేఔట్ లో రిజర్వ్ చేయబడిన పార్కు ప్రాంతాన్ని ప్లాట్ నంబర్లు ప్లాట్ నెం. 251/పార్ట్/నార్త్ సైడ్, ప్లాట్ నెం. 247/నార్త్ పార్ట్/ఈస్ట్ సైడ్, ప్లాట్ నెం. 247/నార్త్ పార్ట్/వెస్ట్ సైడ్ పార్ట్, ప్లాట్ నెం. 247/మిడిల్ పార్ట్, ప్లాట్ నెం. 248/నార్త్ పార్ట్, ప్లాట్ నెం. 248/పార్ట్, ప్లాట్ నెం. 248/సదరన్ పార్ట్, ప్లాట్ నెం. 247/తూర్పు పార్ట్ లో ఉన్న పార్క్ తో పాటు రోడ్డు కోసం ఉద్దేశించిన 60 గజాల స్థలాన్ని పలువురు ఆక్రమించుకొని కబ్జాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే అక్రమ నిర్మాణాలు వెలిసిన చోట మున్సిపల్ అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు.

## చురుగ్గా నైరుతి రుతుపవనాలు.. ముందుగానే తొలకరి..!

దేశవ్యాప్తంగా ఈ ఏడాది వర్షాలు ముందుగానే పలకరించనున్నాయి. ఐదు రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) స్పష్టం చేసింది.దక్షిణ, మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించిన రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్లు ఐఎండీ తెలిపింది. మే 25వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో వచ్చే వారం రోజులు వర్షాలు ఉధృతి కొనసాగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది. కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, వైఎస్సార్, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వచ్చే 24 గంటట్లో భారీ వర్షాలకు అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. నిన్న(సోమవారం) రేపల్లెలో 9 సెం.మీ వర్షపాతం నమోదైంది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**- 20 మంది మావోయిస్టులు మృతి**

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. తుపాకులు గర్జించాయి.. తూటాలు పేలాయి. 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. నారాయణపూర్ జిల్లా మాధ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్‌జీ బలగాలు కలిసి కూంబింగ్ నిర్వహించాయి. మావోయిస్టులు తారసపడడంతో భద్రతా బలగాలు కాల్పులు ప్రారంభించారు. ఈ ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## హాస్గుల్, కుర్లా ఇసుక రీచులకు అనుమతి

కామారెడ్డి జిల్లా మంజీర నది తీరంలోని బిచ్కుంద డివిజన్ పరిధిలో హాస్గుల్, కుర్ల గ్రామ గ్రామాల పరిధిలోని పరిమిత సంఖ్యలో ఇసుక రీచ్ లకు అనుమతులు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. షరతులతో కూడిన ఇసుక రీచ్ లకు అనుమతి ఇచ్చామన్నారు. బుధవారం నాడు డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశము జిల్లా కలెక్టరు ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశములో హస్గుల్, కుర్లా గ్రామాలకు స్టానిక అవసరాలకు సంబంధించి ఇసుక లభ్యత , దాని పర్యావరణ అనుమతులు, మట్టికీ సంబంధించి కనీస పరిమాణములో స్థానిక అవసరాలకు తహసిల్దారులకు అనుమతులు జారి చేయాలని జిల్లా కమిటీ నిర్ణయించిందన్నారు. సులబమైన పద్ధతి మరియు ఇసుక రవాణా నియంత్రించడం లో చెక్ పోస్టులు పెట్టేందుకు కావలసిన ఏర్పాట్ల గురించి జిల్లా కమిటీ చర్చించిందన్నారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ వి. విక్టర్ అదనపు కలెక్టర్, కె.ఎన్. రెడ్డి, అడిషనలు ఎస్పీలు, నాగేశ్, సహాయ సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖా (ఇంచార్జ్), సతీశ్ యాదవ్, జిల్లా భూజల శాఖా, సాలుమాను, ఇ.ఇ. ఇరిగేషన్ శాఖా, శ్రీనివాస్ ఇతర అదికారులు పాల్గొన్నారు.

## వేలాదిగా కాకుండా హిందూ ఐక్యతను చాటేందుకు లక్షలాదిగా తరలిరావాలి

**బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి పిలుపు**



ప్రతి ఏడాది కరినగర్ నడిబొడ్డున నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర ఈసారి మరో శకానికి నాంది పలికేలా ఉండాలంటే హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు గడప గడప నుండి లక్షలాదిగా తరలివచ్చి ఈ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేసి “పహల్గాం మృతులకు అంకితం” చేసే విధంగా ఉండాలంటే ప్రతి హిందువు స్వచ్ఛందంగా ఈ హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలని న్యాయవాది, బీజేపీ సీనియర్ నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే ఈ హిందూ ఏక్తా యాత్ర తేదీ 22 మే 2025 గురువారం రోజున సాయంత్రం 4:00 గంటలకు కరినగర్ లోని వైశ్యభవన్ నుండి ప్రారంభమవుతుందన్నారు. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి, అఖిల భారత సాంస్కృతిక కళా ప్రముఖ్ అప్పాల ప్రసాద్ జీ పాల్గొంటున్నారన్నారు. ఈ యాత్ర వైశ్యభవన్ నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, గంజ్, కమాన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, బస్టాండ్, సిపి ఆఫీస్, కలెక్టర్ క్యాంపు ఆఫీస్, మదీన కాంప్లెక్స్ నుండి తిరిగి మళ్లీ వైశ్యభవన్ కు చేరుకుంటుందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ హిందూ ఏక్తా యాత్రకు వేలాదిగా కాకుండా లక్షలాదిగా హిందూ బంధువులు తరలిరావాలని, ఈ యాత్ర విజయవంతంతో దేశంలో ఉంటూ, దేశానికి వ్యతిరేకంగా, హైందవ ధర్మానికి వ్యతిరేకంగా, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడుతూ పాకిస్తాన్ లాంటి ఉగ్రవాద దేశాలకు వంతపాడుతున్న అర్బన్ నక్సల్స్ అనే దేశద్రోహులకు గుణపాఠం చెప్పే విధంగా ఈ యాత్ర కొనసాగాలంటే ప్రతి హిందువు ప్రతి గడప గడప నుండి తరలిరావాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. ముఖ్యంగా ఈ యాత్ర పహల్గాం మృతులకు అంకితం చేసేలా, భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలిపేలా ఉండబోతోందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా ఈ యాత్రలో తప్పకుండా పాల్గొని యాత్రను విజయవంతం చేసే విధంగా పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి కోరుతూ పిలుపునిచ్చారు.

## దేశ భద్రత, సమగ్రతను కాపాడే విషయంలో రాజకీయాలకు తవులేదు

- సీఎం రేవంత్ రెడ్డి
- రాజీవ్ గాంధీకి ఘన నివాళి



దేశ భద్రత, సమగ్రతను కాపాడే విషయంలో రాజకీయాలకు ఏమాత్రం తావు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి, భారత వీర జవాన్లకు ఎప్పుడూ అండగా నిలబడుతామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవలి కశ్మీర్ ఘటనల నేపథ్యంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించి వారికి శాశ్వత గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించామని చెప్పారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ముందు ఆ మహనేత విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. రాజీవ్ గాంధీ గారి వర్ధంతి రోజున “ఉగ్రవాద వ్యతిరేక దినం”గా పాటిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై పోరాటం చేయడం ప్రతి భారతీయుడి దృఢ సంకల్పమని అన్నారు. కశ్మీర్ లో పర్యాటకులపై కాల్పుల ఘటన, ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పోరాటం చేస్తున్న వీర సైనికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటగా సంఘీభావ ర్యాలీ నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించామని గుర్తుచేశారు. గతంలో యుద్ధం జరిగినప్పుడు ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారు పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పారని, ఉగ్రవాదులను నిర్మూలించడంలో ఇందిరాగాంధీ మనకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆ యుద్ధం సందర్భంగా ఆనాడు అమెరికా, లేదా ఇతర దేశాల మధ్యవర్తిత్వాన్ని ఇందిరా గాంధీ అంగీకరించలేదని గుర్తుచేశారు. భారత దేశ భద్రతను కాపాడుకోవడంలో ఎవరి సూచనలు, మధ్యవర్తిత్వం అక్కరలేదని స్పష్టంగా చెప్పారని అన్నారు. కశ్మీర్ ఘటనలపై పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే తో పాటు అందరం కేంద్రానికి, పోరాటం చేస్తున్న వీర జవానులకు అండగా నిలబడ్డామని, ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. దేశ సమగ్రతను కాపాడటంలో మహాత్మాగాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పీవీ నరసింహారావు, విగ్రహాలతో ఈ ప్రాంతం భారతీయులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు. దేశాభివృద్ధిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఓటు హక్కును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ఓటు హక్కు కల్పించారని, ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో 21 వ శతాబ్దంవైపు దేశాన్ని నడిపించారని గుర్తుచేసుకున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారు, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ మేయర్ పాల్గొన్నారు.

## బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలి




**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్**

బీసీలకు చట్టసభలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనాభాలో అత్యధికంగా బీసీలు ఉన్నప్పటికీ కూడా చట్టసభలలో బలహీన వర్గాల ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గుతూ వస్తుందని, అగ్రవర్ణాల ఆధిపత్యంలో బీసీలు ఓటు బ్యాంకు గానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల దిశగా బీసీలను రానివ్వకుండా గ్రామస్థాయిలోని బీసీలను అంచివేస్తున్నారని, బీసీలు కేవలం గ్రామాలలో చిన్నచిన్న పదవులు ఆశ చూపి, బీసీ లను గ్రామ మండల స్థాయి వరకు పరిమితం చేస్తూ, రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా అగ్రవర్ణ కులాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి రాష్ట్రంలో బలహీన వర్గాల జనాభా అత్యధికంగా ఉన్నా కూడా అనుకున్న స్థాయిలో బీసీలు చట్ట సభలలోకి అడుగు పెట్టలేక పోతున్నారని, కాబట్టి బీసీలకు చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తే బీసీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో బీసీలకు అవకాశం కల్పిస్తే, పేదరిక నిర్మూలన దిశగా బీసీల బ్రతుకులు మారే అవకాశం ఉంటుందని అన్నారు. బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించి, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకొని ఆ దిశగా అడుగులు వేయాలని, ఆయన అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తమ్మడబోయిన అర్జున్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, రాపోలు పరమేష్, మురళీ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు నోటీసులు, దుర్మార్గమైన చర్య

- తెలంగాణ ఆత్మగౌరవానికి గొడ్డలిపెట్టు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజి మంత్రి హరీష్ రావు గారికి నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఎదుగుతున్న నాయకులను, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నాయకులను ఇలా వేధించడం దారుణమన్నారు. విశ్వఖ్యాతి గాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుతో కేసీఆర్ వచ్చిన ఖ్యాతిని, ప్రజల్లో ఏర్పడిన గౌరవాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా కక్ష తీర్చుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏం నేరం చేశారని కేసీఆర్ గారిని వెంటబడ్డారు?” అని ఆయన నిలదీశారు.తెలంగాణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడినందుకా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన వరప్రదాయిని ‘కాళేశ్వరం’ కట్టినందుకా? కోటి ఎకరాలకు సాగు నీరు ఇచ్చినందుకా? రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ తో రైతును రాజును చేసినందుకా ?మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు ఇచ్చినందుకా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు చేసినందుకా? రూ.2000 ఫించన్‌ను రూ.3 వేలకు పెంచినందుకా? వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు స్థాపించినందుకా? అద్భుతంగా సెక్రటేరియట్ నిర్మించినందుకా? 33 మెడికల్ కాలేజీ తీసుకొచ్చి కట్టించినందుకా ? ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించినందుకా? ఇవి నేరాలైతే, వాటిని ఖచ్చితంగా మేము మళ్ళీ చేస్తాం అని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో ఉద్యోగులకు 73% ఫిట్‌మెంట్, తెలంగాణ ఇంక్రిమెంట్, కేసీఆర్ కిట్, మిషన్ కాకతీయ కింద చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యాంలు, బతుకమ్మ చీరల పంపిణీ, పండుగల కానుకలు, యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం, కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం ం ఇవన్నీ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన అభివృద్ధి చిహ్నాలు అన్నారు. విచారణల పేరుతో వేధిస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరు” అని ఆయన హెచ్చరించారు. కరోనా వంటి ప్రపంచ విపత్తులోనూ ప్రజల మధ్య ఉండి ధైర్యం ఇచ్చిన నాయకుడు కేసీఆర్ గారు. అలాంటి మహానేతను కించపరచాలన్న యత్నాలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. ఇది తట్టుకోదగిన విషయం కాదు” అని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ తాటాకు చప్పుళ్లకు భయపడే బీఆర్ఎస్ కాదు. కేసీఆర్ గారితో గోక్కున్నోళ్లెవరు బాగుపడలేరు. కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదు,” అని కౌశిక్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయలేని దౌర్భాగ్యాన్ని ప్రజల దృష్టి నుండి మళ్లించేందుకు కేసీఆర్ గారికి నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు. కానీ ప్రజలు చూస్తున్నారు%ౌ% ఈ కుట్రలన్నీ ఒక్కరోజు విడిచిపెట్టబడవు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారు,” అని పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణాన్ని వేగవంతం చేసి, లబ్ధిదారులు వర్షాకాలంలోపు గృహప్రవేశం చేసేలా సబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె కనగల్ మండలం తేలకంటి గూడెంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా, ఈ సంవత్సరం జనవరి 26న కనగల్ మండలం, తేలకంటి గూడెంలోని ఇండ్లు లేని 107 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారీ. ఇందులో 71 ఇండ్లు గ్రౌండ్ కాగా, ప్రస్తుతం 48 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో, రెండు రూఫ్ స్థాయిలో ఉన్నాయి. 44 ఇండ్లకు సంబం ధించి బేస్మెంట్ వరకు బిల్లుల చెల్లింపులు చేసినట్లు తెలిపారు. ఇండ్లను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... మంజూరైన అన్ని ఇండ్ల నిర్మాణాలన్నింటిని వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ, సంవత్సరాలనుండి గుడిసెల్లో జీవిస్తున్న తమకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాకుండా, ఇంత త్వరగా ఇండ్లు కట్టించి ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందుకుగాను వారు రాష్ట్ర ప్రభుత్వానికి ,జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు..

**జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**



మే 22 నుండి 29 వరకు నారాయణపేట జిల్లా పరిధిలోని 11 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బన్స్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

**ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ**

**సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం**



**న్యూఢిల్లీ,మే 21** : వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరఫున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరపు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ సంజీవ్ ఖాన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు.

## హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మే 21** : నగరంలో మరో అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనం రెండో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో దట్టంగా పొగ కమ్ముకుంది. మంటలు చెలరేగడంతో భవనంలోని నివాసితులు వెంటనే కిందకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒకే కుటు-ంబంలోని 17మంది ప్రాణాలు కోల్పోయారు.

## క్వారీలో రాళ్లుకూలి ఐదుగురు కూలీల దుర్మరణం

**చెన్నై,మే 21** : తమిళనాడు లోని శివగంగ జిల్లా మల్లకొట్టాయ్ లోని ఓ ప్రైవేట్ రాళ్ల క్వారీలో మంగళవారం అకస్మాత్తుగా రాళ్లు కూలి ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు మురుగనందం, ఆరుముగం, గణేశన్, ఆండిచామి, తమిళనాడుకు చెందిన వారు కాగా, హర్షిత్ ఒడిసాకు చెందిన వాడు. గాయపడిన వారిని మదురై ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతుల కుటు-ంబాలకు రూ. 4 లక్షల వంతున, గాయపడిన వారికి రూ. లక్ష వంతున తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. శిథిలాల్లో ఇరుక్కున్న మృతదేహాలను పోలీసులు, ఫైర్, సహాయ బృందాలు బయటకు తీశారు.

## వికారాబాద్ ప్రమాదపై సిఎం దిగ్భ్రాంతి

**హైదరాబాద్,మే 21** : వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతుల కుటు-ంబాలకు ఆయన సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో ఇవాళ (మంగళవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుకు ఊరట

**షరతులతో కూడిన బెయిల్ మంజూరు**



**బెంగళూరు,మే 21** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతోపాటు- తరుణ్ రాజ్ కొండూరుకు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఇద్దరికీ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 2 లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సాక్షాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించ వద్దని, దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్ల కూడదని , భవిష్యత్తులో ఇదే తరహాలో నేరాల్లో పాల్గొనవద్దని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇం-టె-లిజెన్స్ 60 రోజుల్లోగా ఛార్జిషీట్‌ను దాఖలు చేయలేకపోయారు. ఈ నేపథ్యంలో వీరు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు , షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కన్నడ నటి అయిన రన్యారావును మార్చి 3న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇం-టె-లిజెన్స్ అధికారులు అరెస్టు చేశారు. విమానాశ్రయంలో ఆమెను అదుపు లోకి తీసుకుని రూ. 12.56 కోట్ల విలువైన 14.2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదే కేసులో తరుణ్‌రాజ్, సాహిల్ సకారియా జైన్‌లను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ ముగ్గురు బెంగళూరు లోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా, కేంద్రం ముగ్గురిపై ఏప్రిల్ 22న కాఫిపోసా చట్టాన్ని ప్రయోగించింది. బెయిల్ లేకుండా దాదాపు సంవత్సరం పాటు- నిందితులను నిర్బంధించడానికి ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఇటీ-వల రన్యా తల్లి చట్టం కింద ఆమెను నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై అభ్యంతరాలు దాఖలు చేయాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ జూన్ 3 వ తేదీకి వాయిదా పడింది.

## ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు విడుదల

**విశాఖపట్టణం,మే 21** ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు విడుదల అయ్యాయి. ఐసెట్ ఫలితాలు ఏయూ వీసీ ప్రొ.రాజశేఖర్ విడుదల చేశారు. ఏపీ ఐసెట్‌లో 95.86 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. విశాఖకు చెందిన మనోజ్ మేకా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. సందీప్ రెడ్డి, కృష్ణ సాయిలకు వరుసగా ద్వితీయ, తృతీయ ర్యాంకులు దక్కాయి. ఫలితాలను వెబ్ సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. అలానే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009లో ఫలితాలు పొందవచ్చు. ఐసెట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. 'ఏపీ ఐసెట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు. ఫలితాలు వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009లో అందుబాటు-లో ఉన్నాయి. 34,131 మంది విద్యార్థులలో 32,719 మంది విద్యార్థులు అర్హత సాధించారు (95.86శాతం )మీ ఉజ్వల విద్యా భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు' అని నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

## ఆపరేషన్ సిందూర్ చిన్ని యుద్ధం మాత్రమే

**పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు**

**కేంద్రాన్ని ఆడిపోసుకున్న మల్లికార్జున ఖర్గే**

**ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత**



**న్యూఢిల్లీ,మే 21** : జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు రక్షించడంతో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం అని అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందే ప్రధాని నరేంద్రమోడీకి సమాచారం ఉందని ఆరోపించారు. ఆ తర్వాతే ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే మరోసారి అన్నారు. దాడి జరిగే అవకాశం ఉందని ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నించారు. కర్ణాటకలో జరిగిన సమ-ర్పణే సంకల్ప ర్యాలీలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఏప్రిల్ 17న కాశ్మీర్‌లో పర్యటించి ఉండాల్సింది, కానీ నిఘా వర్గాల సమాచారం మేరకు రద్దు చేసుకున్నారని, దీని గురించి మీకు ముందే తెలుసా..? అని ప్రధానిని ప్రశ్నించారు. దీని గురించి ఎందుకు ప్రజలకు సమాచారం ఇవ్వలేదు, ముందే హెచ్చరించి ఉంటే 26 మంది ప్రాణాలను కాపాడగలిగే వాళ్లం అని అన్నారు. ఇప్పుడు అక్కడక్కడ చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్ చైనా మద్దతుతో భారతదేశాన్ని తక్కువ అంచనా వేస్తోందని అన్నారు. 26మంది పౌరులు మరణించగా, ప్రధాని మోదీ బీహార్‌లో ర్యాలీ నిర్వహించడంలో బిజీగా ఉన్నారు. రెండు అఖిలపక్ష సమావేశాలు జరిగాయి, ప్రధానమంత్రి కూడా హాజరు కాలేదు. మేము ఆ సమావేశాలకు దూరంగా ఉంటే, మమ్మల్ని దేశద్రోహులుగా పిలుస్తారు. కానీ మోదీ వాటిని సమావేశాలకు రాకుంటే, దానిని దేశభక్తిగా ముద్ర వేస్తారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకని ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా తీవ్రంగా స్పందించారు. దేశాన్ని, సాయుధ దళాల ధైర్యాన్ని మోసం చేయడమే అని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్ ఒక చిన్న యుద్ధం అని ఖర్గే జీ చెబుతున్నారు. మన సాయుధ దళాలు పాకిస్తాన్‌లోకి ప్రవేశించి

అక్కడ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశాయని, 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రాహుల్ గాంధీ, ఖర్గే జీ అర్థం చేసుకోలేకపోతున్నారా? పాకిస్తాన్ 11 వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయి, నేడు పాకిస్తాన్ బాధతో ఏడుస్తోందని అన్నారు.

## విదేశాంగ విధానంపై ప్రపంచ దేశాలకు వివరణ

**బృందంలో తనను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు**

**ప్రధాని మోడీకి కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ లేఖ**



**న్యూఢిల్లీ,మే 21** : ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు తనను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యతను తనపై విశ్వాసంతో అప్పగించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తన తార్కిక, భాషా పటిమకు అనుగుణంగా ప్రధాని మోదీ ఎంపిక ఉందని వ్యాఖ్యానించారు. విమర్శకులను తికమక పెట్టేలా ఉన్న ప్రధాని నిర్ణయం అత్యున్నత పాలనా ప్రమాణాలకు అనుగుణంగా ఉందనీ కితాబునిచ్చారు. దేశాన్ని బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల వారిని కలుపుకుని వెళ్లాలన్న కృతనిశ్చయం ప్రధాని నిర్ణయంలో ప్రతిఫలిస్తోందని వ్యాఖ్యానించారు. సంక్లిష్ట ఆంగ్ల భాషలో లేఖ రాసిన శశి థరూర్.. ప్రస్తుత పరిస్థితులను ప్రతిఫలించేలా పదజాలాన్ని ఎంచుకున్నట్టు-వివరించారు. మిలిటరీ చర్యల తర్వాత భారత్ వ్యూహాత్మక అవసరాలను ప్రపంచ వేదికలపై వివరించేందుకు తనను, ఇతర ఎంపీలను మోదీ ఎంపిక చేశారని అన్నారు. స్వతంత్ర అభిప్రాయాలున్న వ్యక్తులకు ప్రాధాన్యం ఉంటుందన్న రాజకీయ సంకేతం కూడా ఇందులో ఇమిడి ఉందని తెలిపారు. దౌత్యపరంగానూ ఇది తగిన చర్యని అభిప్రాయపడ్డారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చర్యకు అదే స్థాయిలో సంక్లిష్ట భాషతో జవాబిచ్చానని శశిథరూర్ అన్నారు. భారత్ ఉద్దేశాలు, ఆందోళనను ప్రపంచ దేశాలు అర్థం చేసుకునేలా తన దౌత్య పరిజ్ఞానం, భాషా నైపుణ్యాలతో వెల్లడిస్తానని అన్నారు. వివిధ దేశాల వారికి చేరేలా భారత వాణిని తగిన రీతుల్లో వినిపిస్తానని మాటిచ్చారు. ఈ మిషన్ ఫలితం ఎలా ఉన్నప్పటికీ భారతదేశ ప్రయోజనాల కోసం కట్టు-బడి ఉంటానని తెలిపారు. ఆంగ్ల భాషపై ఇంగ్లీష్ సాహిత్యవేత్తలతో సమానమైన పట్టున్న ఎంపీ శశి థరూర్ రాసిన ఈ లేఖ ప్రస్తుతం నెట్టింట పెద్ద చర్చకే దారి తీసింది. లేఖలోని పదజాలం, భావాల లోతు, అందులోని నిగూఢార్థాలను మెదడుకు ఎక్కించుకునేందుకు జనాలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. తాము డిక్షనరీలు ముందేసుకుని కూర్చొని లేఖను చదువుతున్నామని కొందరు సెటైర్లు సైతం పేల్చారు.

## పెంచిన మెట్రో ఛార్జీల్లో స్వల్పంగా తగ్గింపు



**హైదరాబాద్,మే 21** నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్తా దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు- ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు-వెల్లడించింది. కాగా, ఇటీ-వల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.

# నా భర్త డీఎంకే లీడర్ల దగ్గరకు నన్ను పంపిస్తున్నాడు



చెన్నై : తమిళనాడుకు చెందిన ఒక మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది. రాజకీయా నేతలతో గడపాలని తన భర్త ఒత్తిడి చేస్తున్నాడని, 20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకుల వద్దకు పంపడమే అతని పని అంటూ సంచలన ఆరోపణలు చేసింది. ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ యూత్ వింగ్ డిప్యూటీ సెక్రటరీగా ఉన్న దేవసేయల్ అనే వ్యక్తి భార్య ఈ ఆరోపణలు చేసింది. 40 ఏళ్ల దేవసేయల్.. తనను రాజకీయ నేతలతో గడపాలని హింసిస్తున్నాడని, తాను ఎవరిని చూపిస్తే వారితో గడపాలని టార్చర్ చేస్తున్నాడంటూ ఆరోపించింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. తనను ముక్కలుగా నరుకుతానని బెదిరిస్తున్నట్లు ఆమె పేర్కొంది. ఈ మహిళ చేసిన ఆరోపణలతో ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీ నేతలు ఈ ఆరోపణలపై స్పందించి.. అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు. అరక్కోణం జిల్లాకు చెందిన 20 ఏళ్ల కళాశాల విద్యార్థిని అయిన ఆ మహిళ, డీఎంకే యువజన విభాగం డిప్యూటీ సెక్రటరీ అని చెప్పుకునే దేవసేయల్ అనే తన భర్త ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే తన కుటుంబ సభ్యులను కాల్చి చంపుతానని బెదిరించాడని కూడా చెప్పింది. ఆమె మాట్లాడుతూ.. "కాలేజీకి వెళ్లే దారిలో అతను నాపై దాడి చేశాడు. నన్ను గాయపరిచాడు, నా ఫోన్‌ను పగలగొట్టాడు. నువ్వు ఫిర్యాదు చేస్తే ఏమీ జరగదు, పోలీసులు నాకు మద్దతు ఇస్తారు అని బెదిరించాడు. అతని కారణంగానే నేను విషం తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాను" అని ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే పార్టీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొంది. "20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకులతో పడుకోబెట్టడమే అతని పని. అతనిపై ఎప్పుడూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నేను ఫిర్యాదు చేస్తానని చెబితే, నన్ను ముక్కలు ముక్కలుగా నరికివేస్తానని బెదిరించాడు. కారులో నన్ను హింసించి, అతను చూపించిన వ్యక్తులతో పడుకోమని చెప్పాడు. అతని బెదిరింపులతో నేను నా ఇంటిని బయటికి రాలేకపోతున్నాను. దాంతో పరీక్షలకు హాజరు కాలేకపోయాను" అని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.

# ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోంది



గువాహటి: పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్స్ స్థితిగతులపై అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. కల్లోలిత బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో అపారమైన ఖనిజ సంపద ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఆ ప్రాంతం అభివృద్ధి చెందలేదన్నారు. ఈ క్రమంలోనే బలోచిస్థాన్ ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోందని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పేర్కొన్నారు. ఈ మేరకు హిమంత తన 'ఎక్స్' ఖాతాలో ట్వీట్ చేశారు.

"బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీగా ఖనిజ సంపద ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది. దశాబ్దాల తరబడి ఆ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ ఎక్కువైంది. పాకిస్థాన్‌లోని మొత్తం ఖనిజ సంపదలో 80 శాతానికిపైగా బలోచిస్థాన్‌లోనే ఉండగా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అక్కడ భారీగా రాగి- బంగారు నిక్షేపాలు కూడా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించని సుమారు 5.9 బిలియన్ టన్నుల ఖనిజం, 41.5 మిలియన్ ఔన్సుల బంగారం, 35 మిలియన్ టన్నుల రాగి కూడా ఉంది" అని హిమంత తెలిపారు.

ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్‌లో సుయ్ గ్యాస్ నిక్షేపాలు ఉన్నట్లు 1952లో కనుగొనగా.. 2020 నాటికి పాకిస్థాన్‌కు సుమారుగా 56శాతం సహజ వాయువును అందిస్తోందని హిమంత బిశ్వశర్మ చెప్పుకొచ్చారు. బలోచిస్థాన్‌లోని గ్వదర్ ఓడరేవు 770 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని కలిగి ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, ప్రాథమిక మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవన్నారు. ప్రభుత్వ రంగ ఉపాధిలో బలోచిస్థాన్ ప్రావిన్స్ వాటా కూడా తక్కువగా ఉందని పేర్కొన్నారు. ప్రజలు సమృద్ధిగా వనరులు ఉన్న ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని వివరించారు. బలోచిస్థాన్‌లో వనరుల కొరత లేదు కానీ.. పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ దోపిడీ అధికంగా ఉందని హిమంత ఆరోపించారు. కాగా.. పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పాక్ ప్రభుత్వ తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు.

## ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు ప్రమోషన్



భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ పాకిస్థాన్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిం మునీర్‌కు ఆ దేశ ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. దేశంలోనే అత్యున్నత సైనిక హోదా అయిన 'ఫీల్డ్ మార్షల్' గౌరవాన్ని ఆయనకు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో జనరల్ ఆసిం మునీర్‌ను 'ఫీల్డ్ మార్షల్'గా నియమించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ పదోన్నతి ద్వారా ఆసిం మునీర్ పాకిస్థాన్ సైనిక చరిత్రలో అత్యున్నత హోదాను అలంకరించిన కొద్దిమంది అధికారుల జాబితాలో స్థానం సంపాదించారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్న నేపథ్యంలో, పాకిస్థాన్ తన సైన్యాధిపతికి ఇలాంటి ఉన్నతస్థాయి పదోన్నతి కల్పించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, అంతర్గత భద్రతా సవాళ్ల నేపథ్యంలో సైన్యం పాత్ర కీలకంగా మారిన సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండ చరియలు..
# చిక్కుకుపోయిన వందలాది యాత్రికులు



ఇంటర్నెట్‌డెస్క్: ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్-మానససరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగిపడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితో పాటు స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయకచర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని సూచించారు ఐదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్- మానస సరోవర్ యాత్రను ఈ ఏడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. '50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ నుంచి, 10 బృందాలు సిక్కిం నాథులా పాస్ నుంచి ఈ యాత్రకు తరలి వెళ్తాయి' అని వెల్లడించింది. యాత్ర కోసం దరఖాస్తులను %ఎఎ.త్రశీజ.అఅ%లో సమర్పించవచ్చని, కంప్యూటర్ జనరేటెడ్ విధానం ఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది.

కొవిడ్ కారణంగా కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు యాత్ర 2020లో ఆగిపోయింది. ఆ తర్వాత గల్వాన్ ఘర్షణల కారణంగా భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. గతేడాది రష్యాలో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెటచ్చే చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే కైలాస్- మానస సరోవర్ యాత్రను తిరిగి ప్రారంభిస్తున్నారు. సాక్షాత్తూ పరమశివుడు నివాసముంటాడని విశ్వసించే చోటు కైలాస పర్వతం బ్రహ్మ ముహూర్తంలో దేవతలు స్నానమాచరించే ప్రాంతంగా విశ్వసించే మానస సరోవరం సరస్సు అక్కడికి చేరువలోనే ఉంటుంది. టిబెట్‌లోని ఈ రెండు సుమనోహర పుణ్యక్షేత్రాలు హిందువులతో పాటు జైనులు, బౌద్ధులకూ అత్యంత పవిత్రమైనవి. ఏటా ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కైలాస-మానస సరోవర యాత్రలో పాల్గొంటారు.

# విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలి



వక్ఫ్ చట్టం 1995లోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయదలచుకుంటే, వాటిని కేవలం మూడు కీలక అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. గతంలో ఈ కేసును విచారించిన ధర్మాసనం గుర్తించిన మూడు అంశాలకే ప్రస్తుత విచారణను కూడా పరిమితం చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మూడు అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ సమాధానాలను, అఫిడవిట్‌ను దాఖలు చేసిందని ఆయన గుర్తుచేశారు. అయితే, పిటిషనర్లు తాజాగా దాఖలు చేసిన లిఖితపూర్వక సమర్పణల్లో మరిన్ని కొత్త అంశాలను లేవనెత్తుతున్నారని, ప్రస్తుతానికి విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలని ఆయన అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ వాదనలను పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ... సొలిసిటర్ జనరల్ చేసిన విజ్ఞప్తిని అంగీకరించలేదు. విచారణ పరిధిని కుదించవద్దని వారు కోరారు. గతంలో ఏప్రిల్ 17న జరిగిన విచారణ సందర్భంగా బై-యూజర్ సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అదేవిధంగా, వక్ఫ్ బోర్డుల్లో ఎటువంటి కొత్త నియామకాలు చేపట్టబోమని కూడా అప్పట్లో కేంద్రం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించిన మూడు అంశాల్లో మొదటిది, వక్ఫ్ బై యూజర్ లేదా వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారానికి సంబంధించినది. ఇక రెండో అంశం, రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లిం వర్గాలు వ్యతిరేకించడం. మూడోది, వక్ఫ్ ఆస్తుల సర్వే బాధ్యతను సర్వే కమిషనర్ నుంచి జిల్లా కలెక్టర్‌కు బదిలీ చేసే నిబంధనపై వ్యక్తమవుతున్న అభ్యంతరాలు.

## పాకిస్తాన్‌లో ఘంటసాలసాంగ్

న్యూఢిల్లీ : పాకిస్థాన్ లో ఓ ప్రాచీన ఆలయంలో మన ఘంటసాల వెంకటేశ్వరరావు ఆలపించిన పాట వినిపించడం తెలుగు రాష్ట్రాల్లో వైరల్ అవుతోంది. గూఢచర్యం ఆరోపణలతో అరెస్టైన భారతీయ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గతంలో షూట్ చేసిన ఓ వీడియో ద్వారా ఈ ఆసక్తికర దృశ్యం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో యూట్యూబ్ లో చక్కర్లు కొడుతోంది. సంబరంగా షేర్ చేసుకుని మరీ చూస్తున్నారు సంగీత ప్రియులు. హర్యానాలోని హిసర్ కి చెందిన 33 ఏళ్ళ జ్యోతి మల్హోత్రాకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెల్ విత్ జ్యో పేరుతో వీడియోస్ చేస్తుంటుంది. ట్రావెల్ విత్ జ్యో పేరుతో యూట్యూబ్ చానెల్ ఉంది. పహల్గాం దాడి జరగడానికి రెండు నెలల ముందు ఆమె కటాస్ రాజ్ గుడిలో ఓ వీడియో షూట్ చేసింది. అక్కడ శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలున్నాయి. జ్యోతి ఆంజనేయుడి ఆలయంలోకి వెళ్లగానే అక్కడ తెలుగు పాట వినిపించంది. ప్రఖ్యాత గాయకుడు ఘంటసాల పాడిన భూకైలాస్ శినమాలో రాముని అవతారం పాట అది. రాముని అవతారం రఘుకుల సోముని అవతారం అంటూ ఆంజనేయుడి ఆలయంలో కూర్చుని ఓవ్యక్తి పాడుతున్న వీడియోని షూట్ చేసింది జ్యోతి. 50 నిముషాల 52 సెకెన్లు ఉన్న ఈ ట్రావెల్ వీడియోలో 6 నిముషాల 50 సెకెన్ల దగ్గర తెలుగు పాట మీరు వినొచ్చు. పాకిస్థాన్ కోసం గూఢచారిగా మారిందన్న ఆరోపణలతో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అరెస్ట్ చేశారు. ఢిల్లీలో పాక్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో ఆమె పాకిస్తాన్ కోసం గూఢచారిగా పని చేయటం ప్రారంభించిందనే ఆరోపణలున్నాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనకు రెండు నెలల ముందు జ్యోతి పహల్గాం వెళ్లి వీడియోస్ తీసినట్టు సమాచారం. ఆ సమాచారాన్ని పాకిస్థాన్ ఏజెంట్లకు చేరవేసిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడి జరగడానికి జ్యోతి పంపిన వీడియో కూడా కారణం కావొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత నెలకొన్ని ఉద్రిక్తతక సమయంలోనూ ఆమె ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలో అధికారి డానిష్ తో టచ్ లో ఉన్నట్టు నిర్ధారణ అయింది. కేవలం పాకిస్థాన్ లో మాత్రమే కాదు.. జ్యోతి పలుమార్లు పాకిస్థాన్ లో పర్యటించింది, ఓసారి చైనా కూడా వెళ్లొచ్చినట్టు పోలీసులు వెల్లడించారు. దేశానికి సంబంధించిన సున్నితమైన విషయాలు పాకిస్తాన్‌కు చేరవేసినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఆమె సోషల్ మీడియా అకౌంట్స్ పై నెటిజన్లకు ఫోకస్ పెరిగింది. ఇందులో భాగంగా వీడియోస్ లో ఈ తెలుగు పాట వెలుగుచూసింది. పరాయిదేశంలో అందులోనూ పాకిస్థాన్ లో ఆలయంలో ఘంటసాల పాట వినిపించడం తెలుగువారిని ఆనందంలో ముంచెత్తుతోంది.

## 7 నెలలు.. 25 పెళ్లిళ్లు...
## భోపాల్‌లో పెళ్లి ముఠా

జైపూర్ : ఓ మహిళ కేవలం 7 నెలల్లోనే ఏకంగా 25 మందిని పెళ్లి చేసుకుంది. వామ్మో అంత మందిని ఎందుకు చేసుకుంది అని మీకు డౌట్ రావొచ్చు. ఆ పెళ్లిళ్ల వెనుక పెద్ద స్కామ్ ఉంది. అదేంటో తెలిస్తే.. పెళ్లి కానివారికి పెళ్లి సంబంధం వచ్చిందంటేనే గుండెలు జారిపోతాయ్. వయసు పైబడుతున్నా ఇంకా పెళ్లి కాని యువకులను టార్గెట్ చేసి, పెళ్లి చేసుకుని విలువైన వస్తువులతో ఉడాయిస్తున్న మహిళను రాజస్థాన్ పోలీసులు అరెస్టు చేశారు. భోపాల్‌లో సవాయ్ మాధోపూర్ పోలీసులు ఆ మహిళను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆ మహిళ కేవలం 7 నెలల వ్యవధిలోనే 25 మంది యువకులను పెళ్లి చేసుకొని మోసం చేసినట్లు బయటపడింది. అయితే ఈ స్కామ్‌లో ఆ మహిళ ఒక్కతే కాదు.. ఆమె వెనుక పెద్ద గ్యాంగే ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌కు చెందిన అనురాధ పాశ్వాన్ (23) గతంలో ఓ ఆసుపత్రిలో పనిచేసింది. భర్తతో గొడవల కారణంగా విడాకులు తీసుకున్న అనురాధ.. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌కు మకాం మార్చింది. భోపాల్‌లో నివసిస్తూ ఓ పెళ్లిళ్ల ముఠాతో చేతులు కలిపింది. పెళ్లి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న యువకులను ఈ ముఠా సభ్యులు లక్ష్యంగా చేసుకునేవారు. ఒక మంచి పెళ్లి సంబంధం ఉందని చెప్పి అనురాధ ఫొటో చూపించేవారు. ఆ తర్వాత చట్టబద్ధంగా వివాహం జరిపించి, పెళ్లి చేసినందుకు భారీగా కమిషన్ తీసుకునేవారు. అనురాధ కొద్దిరోజులు అత్తారింట్లో ఉండి, వీలు చిక్కగానే బంగారం, నగదు, ఎలక్ట్రానిక్ వస్తువులతో రాత్రికి రాత్రే ఉడాయించేది. ఇలా వివిధ రాష్ట్రాల్లో 7 నెలల్లో 25 మందిని మోసం చేసింది. సవాయ్ మాధోపూర్‌కు చెందిన విష్ణు శర్మ అనే వ్యక్తి మే 3న ఇచ్చిన ఫిర్యాదుతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. సునీత, పప్పు మీనా అనే ఇద్దరు ఏజెంట్లకు రూ.2 లక్షలు చెల్లించి అనురాధతో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నానని, ఏప్రిల్ 20న స్థానిక కోర్టులో వివాహం చేసుకున్నానని విష్ణు శర్మ చెప్పాడు. అయితే ఇంట్లోని విలువైన వస్తువులతో అనురాధ మే 2న పారిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సినీ ఫక్కీలో ఓ కానిస్టేబుల్‌ను పెళ్లికొడుకుగా పంపారు. ఏజెంట్‌తో సంప్రదింపులు జరపగా.. అనురాధ ఫొటో పంపించాడు. డైరెక్ట్‌గా కలిసి మాట్లాడాలని చిరునామా తీసుకున్న కానిస్టేబుల్.. ఆ వివరాలను ఉన్నతాధికారులకు అందించాడు. దీంతో పోలీసులు రెయిడ్ చేసి అనురాధను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలో రోష్ని, రఘుబీర్, గోలు, మజ్‌బూత్ సింగ్ యాదవ్, అర్జున్ అనే మరికొందరు నిందితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పదవికాలం మరోసారి పొడిగింపు



దిల్లీ: ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ తపన్ కుమార్ దేకా పదవీకాలం మరోసారి పొడిగించారు. ఆయన పదవీకాలాన్ని మరో ఏడాది వరకు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి ఉత్వర్తులు కూడా జారీ చేసింది. ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన కేసులను సమర్థంగా పరిష్కరించిన తపన్ కుమార్ పదవీకాలం గతేడాది పొడిగించారు. తాజాగా మరోసారి పొడిగించారు. జూన్ 2026 లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. హిమాచల్ ప్రదేశ్ కేడర్‌కు చెందిన దేకా 1988 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన గతంలో రెండు దశాబ్దాల పాటు ఐబీ ఆపరేషన్స్ విభాగానికి అధిపతిగా వ్యవహరించారు. 2008 ముంబయి 26/11 ఉగ్రదాడి సమయంలో కౌంటర్ ఆపరేషన్‌కు బాధ్యత వహించారు.

## 'ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వండి': ఎంపీ ట్వీట్




బెంగళూరులో ఆదివారం (మే 18) ఉదయం 8:30 గంటల నుంచి సోమవారం (మే 19) ఉదయం 8:30 గంటల మధ్య 24 గంటల వ్యవధిలో 105.5 మి.మీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షం నగరాన్ని అస్తవ్యస్తం చేసింది. ప్రయాణం ఇబ్బందిగా మారింది, ఆఫీసులకు వెళ్లలేక ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో బెంగళూరులోని అన్ని కంపెనీలు రెండు రోజులు వర్క్ ఫ్రమ్ సదుపాయం అందించాలని బీజేపీ ఎంపీ పీసీ మోహన్ ట్వీట్ చేశారు. భారీ వర్షాల కారణంగా.. కాగ్నిజెంట్ కంపెనీ ఈరోజు (మే 20) తన ఉద్యోగులను వర్క్ ఫ్రమ్ హోమ్ చేయమని చెప్పింది. అమెరికాకు చెందిన ఈ కంపెనీ.. బెంగళూరులో 40,000 మంది ఉద్యోగులను నియమించింది. ఇన్ఫోసిస్ ఇప్పటికే మూడు రోజుల వర్క్ ఫ్రమ్ ఆఫీస్ విధానాన్ని అనుసరిస్తోంది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టెక్ కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. భారీ వర్షం కారణంగా, సిల్క్ బోర్డ్.. రూపేన అగ్రహార మధ్య హోసూర్ రోడ్డును బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు ఈరోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు తాత్కాలికంగా మూసివేశారు.

# రైల్వే ప్రయాణికులకు ఇకపై ఆ సౌకర్యం లేదు

రైలు ప్రయాణాల్లో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ముఖ్యంగా స్లీపర్ ఏసీ క్లాసుల్లో ప్రయాణించే వారికి రైల్వే శాఖ తీసుకువచ్చిన నూతన నిబంధనలు ప్రయాణ అనుభవాన్ని పూర్తిగా మార్చివేయనున్నాయి. వెయిట్‌లిస్ట్ టిక్కెట్లు కలిగిన వారికి ఇకపై రిజర్వేషన్ బోగీల్లో ప్రవేశం లేదని తేల్చి చెప్పింది. ఈ సంచలన నిర్ణయంతో పాటు, రిజర్వేషన్ గడువు తగ్గింపు, ఆన్‌లైన్ బుకింగ్‌లో ఓటీపీ విధానం వంటి మరిన్ని మార్పులు అమల్లోకి రానున్నాయి. ఈ నూతన నిబంధనలు ఏమిటి? భారతీయ రైల్వే ప్రయాణికులకు ముఖ్యంగా స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించే వారికి ఇది గమనించదగ్గ విషయం. మే 1, 2025 నుంచి రైల్వే శాఖ ప్రవేశపెట్టిన నూతన నిబంధనల ప్రకారం, ఇకపై వెయిట్‌లిస్ట్ కలిగిన టిక్కెట్లతో స్లీపర్ లేదా ఏసీ బోగీల్లో ప్రయాణించేందుకు అనుమతి లేదు. ఈ నిర్ణయం రైళ్లలో పెరుగుతున్న రద్దీని నియంత్రించేందుకు మరియు కన్ఫర్మ్ టిక్కెట్లు కలిగిన ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంతకుముందు వెయిట్‌లిస్ట్ టిక్కెట్లు కలిగిన కొందరు ప్రయాణికులు రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణించేందుకు ప్రయత్నించేవారు. అయితే, కొత్త నిబంధనల ప్రకారం ఆ అవకాశం ఇకపై ఉండదు. ఆన్‌లైన్ లేదా కౌంటర్ ద్వారా పొందిన వెయిట్‌లిస్ట్ టిక్కెట్లు కేవలం జనరల్ (రిజర్వేషన్ లేని) బోగీల్లో ప్రయాణించడానికి మాత్రమే అనుమతించబడతాయి. ఒకవేళ ఎవరైనా ప్రయాణికుడు వెయిట్‌లిస్ట్ టిక్కెట్‌తో స్లీపర్ లేదా ఏసీ బోగీలో ప్రయాణిస్తూ పట్టుబడితే, వారికి భారీ జరిమానా విధించబడుతుంది. స్లీపర్ క్లాస్‌లో అయితే రూ. 250 వరకు, ఏసీ క్లాస్‌లో అయితే రూ. 440 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, వారు ఎక్కిన స్టేషన్ నుంచి తర్వాతి స్టేషన్ వరకు ఛార్జీ కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని టిక్కెట్ తనిఖీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయబడ్డాయి. వెయిట్‌లిస్ట్ టిక్కెట్లతో రిజర్వేషన్ బోగీల్లోకి



ప్రవేశించే ప్రయత్నం చేస్తే వారిని రైలు దింపేసే అధికారం కూడా వారికి ఉంటుంది. రైల్వే శాఖ కేవలం ప్రయాణ నియమాల్లోనే కాకుండా, టిక్కెట్ల రిజర్వేషన్ ప్రక్రియలో కూడా మార్పులు చేసింది. ఇకపై ప్రయాణానికి 120 రోజుల ముందు కాకుండా, కేవలం 60 రోజుల ముందు మాత్రమే రిజర్వేషన్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. టిక్కెట్ల బ్లాకింగ్‌ను నివారించేందుకు మరియు నిజమైన ప్రయాణికులకు టిక్కెట్లు అందుబాటులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ టిక్కెట్ల బుకింగ్‌లో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు రైల్వే శాఖ ఓటీపీ (వన్-టైమ్ పాస్‌వర్డ్) విధానాన్ని తప్పనిసరి చేసింది. ఇకపై ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే ప్రతి ఒక్కరూ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేయాల్సి ఉంటుంది. ఇది వినియోగదారుల ఖాతాలను అనధికారికంగా ఉపయోగించకుండా నిరోధిస్తుంది.


## సుప్రీం లో టెల్కోలకు చుక్కెదురు

దేశంలోని టెలికాం కంపెనీల (టెల్కో)కు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. తమ సర్దుబాటు స్థూల ఆదాయం (ఏజీఆర్)పై చెల్లించాల్సిన బకాయిల నుంచి మినహాయింపు ఇప్పించాలన్న వొడాఫోన్ ఐడియా, భారతి ఎయిర్‌టెల్, టాటా టెలిసర్వీసెస్ విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయ స్థానం తోసిపుచ్చింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏజీఆర్ బకాయిలపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును టెల్కోలు పొరపాటుగా అర్థం చేసుకున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'ఈ పిటిషన్లు చూస్తుంటే ఆందోళన, ఆశ్చర్యం కలుగుతోంది. ఒక బహుళజాతి కంపెనీ (ఎంఎన్‌సీ) ఇలాంటి పిటిషన్ దాఖలు చేస్తుందని ఊహించలేం. ఈ పిటిషన్‌ను మేము డిస్మిస్ చేస్తున్నాం' అని వొడాఫోన్ ఐడియాకు సుతిమెత్తగా చీవాట్లు పెట్టింది. అయితే ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్థిక కష్టాల్లో ఉన్న టెల్కోలను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు వస్తే తాము అడ్డురామని వొడాఫోన్ కంపెనీ తరఫున వాదించిన సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గికి ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వానికి ఆదుకోవాలని ఉన్నా ఏజీఆర్ బకాయిలపై 2021 జూలైలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు అందుకు అడ్డంకిగా ఉందని రోహత్గి ధర్మాసనానికి చెప్పారు. దాంతో ధర్మాసనం ఈ విషయంపై స్పష్టతనిచ్చింది. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రభుత్వం వొడాఫోన్ ఐడియాను ఆదుకునేందుకు కొత్త చర్యలు ఏమైనా తీసుకునే అవకాశం ఉందనే ఆశలు చిగురిస్తున్నాయి.



## రూ. 6,200 కోట్ల కుంభకోణం !

మనీలాండరింగ్ ఆరోపణలతో యుసిఒ బ్యాంక్ మాజీ సిఎండి సుబోధ్ కుమార్ గోయెల్‌ను అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తెలిపింది. కొల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి రూ. 6,200 కోట్లకు పైగా బ్యాంకు రుణాలను మళ్లించినట్లు పేర్కొంది. ఈ నెల 16న న్యూఢిల్లీలోని తన నివాసంలో గోయెల్‌ను ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. 17న కోల్‌కతాలోని ప్రత్యేక




మనీలాండరింగ్ నిరోధక చట్టం కోర్టులో హాజరుపరచినట్లు, 21న వరకు కస్టడీకి అప్పగించినట్లు ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ఓ ప్రకటనలో తెలిపింది. గోయెల్ సిఎండిగా ఉన్న కాలంలో, కొల్‌కతాకు చెందిన సిఎస్‌పిఎల్ కంపెనీకి రూ.6,210.72 కోట్ల నిధులు మళ్లించినట్లు ఇడి తెలిపింది. దీనికి బదులుగా నగదు, స్థిరాస్తులు, ఖరీదైన వస్తువుల రూపంలో గోయెల్ పొందుకున్నట్లు విచారణలో తేలిందని వెల్లడించింది. సిఎస్‌పిఎల్ ప్రధాన ప్రమోటర్ అయిన సంజరు సురేఖను గతేడాది డిసెంబర్‌లో ఇడి అరెస్టు చేసింది.

## అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు క్యాన్సర్ నిర్ధారణ

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నట్టు ఆయన కార్యాలయం తెలియజేసింది. ఇటీవల బైడెన్‌కు ఆ వ్యాధి లక్షణాలు కనిపించడంతో వైద్యులు పరీక్షించి ఆయన ప్రోస్టేట్‌లో చిన్న కణతి ఏర్పడినట్టు గుర్తించారు పరీక్షల్లో క్యాన్సర్ నిర్ధారణ అయినట్టు ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ క్యాన్సర్ తీవ్రత ఎక్కువగా ఉందని అందులో వెల్లడించింది. దీనికి సంబంధించి చికిత్స అందించే అంశంపై బైడెన్ కుటుంబ సభ్యులు వైద్యులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపింది. దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్‌సోషల్ వేదికగా స్పందించారు. " జోబైడెన్‌కు క్యాన్సర్ నిర్ధారణ విషయం తెలిసి నేను, మెలానియా చాలా బాధపడ్డాం. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం " అని ట్రంప్ పేర్కొన్నారు. బైడెన్‌కు క్యాన్సర్ విషయం తనను కలచివేసిందని అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బైడెన్ కుటుంబానికి తాము అండ గా ఉంటామని ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. బైడెన్ పోరాట యోధుడని, ఈ క్యాన్సర్‌ను ఆయన ధైర్యంగా ఎదుర్కొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు బైడెన్ ఆరోగ్యం గురించి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.





## భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చలు

భారతదేశం, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక రంగంలో తమ వ్యాపార సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ఇరు దేశాలు ముందుకు సాగుతున్నాయి. అందుకు సంబంధించిన చర్చల గురించి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. మొదటి దశ వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించడంపై భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ వాషింగ్టన్‌లో నేడు (మంగళవారం) సమావేశమయ్యారు. ఈ విషయాన్ని పీయూష్ గోయల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ చిత్రాన్ని పోస్ట్ చేసి తెలిపారు. ఫస్ట్ ఫేస్ చర్చలు పూర్తి చేసే దిశగా మంచి చర్చలు జరిగాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య మొదటి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలను వేగవంతం చేయడానికి చర్చలు జరిపారు. ఈ ఒప్పందం ద్వారా భారతదేశం, అమెరికా తమ ఆర్థిక సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ ఒప్పందం మొదటి దశను ఈ సంవత్సరం సెప్టెంబర్-అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని రెండు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ చర్చలలో మార్కెట్ యాక్సెస్, రూల్స్ ఆఫ్ ఒరిజినల్, నాన్-టారిఫ్ బారియర్స్ వంటి అనేక అంశాలు ఉన్నాయి. అమెరికా.. భారతదేశంలో తమ వస్తువులు ఎదుర్కొంటున్న కొన్ని సుంకేతర అడ్డంకులపై ఆందోళన వ్యక్తం చేసింది. అదే సమయంలో, భారతదేశం తమ శ్రమాధార రంగాలైన టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, లెదర్ గూడ్స్, గార్మెంట్స్, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, రసాయనాలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటి ఉత్పత్తులకు సుంకాల సడలింపులను కోరుతోంది. మరోవైపు, అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రోకెమికల్ ఉత్పత్తులు, డైరీ, వ్యవసాయ ఉత్పత్తులైన ఆపిల్స్, ట్రీ నట్స్ వంటి రంగాలలో సుంకాల సడలింపులను కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాలు తమ వాణిజ్య లోటును తగ్గించుకోవడానికి, పరస్పర లాభాలను సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి.

## విదేశీ కంపెనీలపై పారాహుషార్




దొడ్డి దారిన భారత కంపెనీలను చేజిక్కించుకునే విదేశీ కంపెనీలకు చెక్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఇప్పటికే ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలనూ సమీక్షిస్తున్నట్లు సమాచారం. దాదాపు తుది దశకు చేరిన కొత్త నిబంధనలను ప్రభుత్వం త్వరలోనే ప్రకటిస్తుందని భావిస్తున్నారు. చైనాతో సహా భారత్‌తో భూ, సముద్ర సరిహద్దులు ఉన్న దేశాల నుంచి వచ్చే ఎఫ్‌డీఐపై ఇప్పటికే అనేక ఆంక్షలు ఉన్నాయి. ఈ కంపెనీలు భారత్‌లో సొంత కంపెనీలు పెట్టాలన్నా లేదా స్థానిక సంస్థలతో కలిసి జాయింట్ వెంచర్ కంపెనీలు ఏర్పాటు చేయాలన్నా ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అయినా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు దొడ్డి దారిన దేశీయ కంపెనీల ముసుగులో భారత్‌లో తమ సొంత వ్యాపారాలు ఏర్పాటు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీఐ నిబంధనలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. కొత్త నిబంధనలతో దేశంలోని విదేశీ కంపెనీలు తమ వాటాలు బదిలీ చేయాలన్నా ప్రభుత్వ ముందస్తు అనుమతిని తప్పనిసరి చేయబోతున్నారు.


## బిజెపి మంత్రి ద్వేషపూరిత ప్రసంగం పిటిషన్‌పై సుప్రీంకోర్టు పరిశీలిన

న్యూఢిల్లీ: కల్నల్ సోఫియా ఖురేషిపై ద్వేషపూరిత ప్రసంగం చేసిన మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు పరిశీలించనుంది. కల్నల్ సోఫియా ఖురేషిపై చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలన్న హైకోర్టు ఆదేశాన్ని సవాలు చేస్తూ విజయ్ షా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉండగా, సుప్రీంకోర్టు విజయ్ షాను తీవ్రంగా విమర్శించింది. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి ప్రతి పదానికి బాధ్యత వహించాలా, ఒక మంత్రి అలాంటి వ్యాఖ్య చేయడం సముచితమా అని ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ అడిగారు.మధ్యప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ మంత్రి కున్వర్ విజయ్ షా ఇండోర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. విజయ్ షాపై నాలుగు గంటల్లో కేసు నమోదు చేయాలని మధ్యప్రదేశ్ హైకోర్టు పోలీసులను కఠినంగా ఆదేశించింది. సెక్షన్ 152 (భారతదేశ సార్వభౌమాధికారం, ఐక్యత మరియు సమగ్రతకు భంగం కలిగించే చర్య), 196 (1) (బి) (వివిధ వర్గాల మధ్య పరస్పర సామరస్యానికి భంగం కలిగించే చర్య), మరియు 197 (1) (సి) (వివిధ వర్గాల మధ్య పరస్పర సామరస్యానికి భంగం కలిగించే చర్య) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది.



# భారీగా తగ్గిన బంగారం ధరలు..

ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. మంగళవారం తులం బంగారంపై రూ.500 మేర ధర తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములపై రూ.450, 24 క్యారెట్లపై రూ.490 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.1000 మేర ధర తగ్గింది. హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 87,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,08,000లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,000లుగా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,250, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర



రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల రేటు రూ.95,020 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

## ఒకప్పుడు కూరగాయలు అమ్మాడు..
# ఇప్పుడు స్టార్ యాక్టర్



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది నటులు తమ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. వీరిలో చాలా మంది బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన వారే. తమ స్వయం కృషితో సినిమా ఇండడస్ట్రీలో స్టార్స్ గా వెలుగొందిన వారే. ఈ ప్రముఖ నటుడు కూడా సరిగ్గా ఇదే కోవకు చెందుతాడు. ఈ నటుడు ఒకప్పుడు వాచ్‌మెన్‌గా పని చేశాడు. కెమిస్ట్‌గా పనిచేశాడు. కూరగాయలు అమ్మాడు.. ఇలా ఎన్నో రకాల పనులు చేశాడు. అదే సమయంలో సినిమా ఆడిషన్స్ కు హాజరయ్యాడు. మొదట అన్నింటా తిరస్కరణలే. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నించాడు. మొదట చిన్న చిన్న సినిమాల్లో అవకాశం వచ్చింది. ఎలాంటి మొహమాటం లేకుండా అన్ని పాత్రలు చేసుకుంటూ వెళ్లిపోయాడు. ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ క్రమంగా స్టార్ నటుడిగా తనను తాను నిరూపించుకున్నాడు. ప్రస్తుతం బాలీవుడ్ లో ది మోస్ట్ ట్యాలెంటెడ్ అండ్ వెర్స టైల్ యాక్టర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఈ యాక్టర్ బాలీవుడ్ తో పాటు తెలుగు, తమిళ్ భాషల్లోనూ సినిమాలు చేస్తోన్నాడు. తన డిమాండ్, క్రేజ్ కు తగ్గట్టుగానే సినిమాకు కోట్లాది రూపాయలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడు. ప్రస్తుతం ఈ నటుడి ఆస్తి సుమారు రూ. 200 కోట్లకు పైగానే ఉంటోంది. ఇక రాజభవనం లాంటి ఇల్లు, లగ్జరీ కార్లు ఇలా తన పడిన కష్టానికి ఇప్పుడు లగ్జరీ లైఫ్ ను ఆస్వాదిస్తున్నాడీ స్టార్ యాక్టర్. అతను మరెవరో కాదు బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. ఆ మధ్యన విక్టరీ వెంకటేష్ నటించిన సైంధవ్ సినిమాలో విలన్ గా నటించాడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. అలాగే ఈ మధ్యన పలు దక్షిణాది సినిమాల్లోనూ మెరుస్తున్నాడు. ఇటీవల ఓ సందర్భంగా మాట్లాడిన నవాజుద్దీన్ తన సినిమా ప్రయాణం గురించి తన అనుభవాలను పంచుకున్నాడు. 'వడోదరలో ఒక నాటకం చూసినప్పుడు నాకు తొలిసారి నటనా అభిరుచి కలిగింది. 'మేము మా కుటుంబంతో కలిసి రాంలీలా నాటకం చూసే వాళ్లం. అదే నాకు నటనతో తొలి పరిచయం. నా స్నేహితుడు ఒకరు రామ్ పాత్ర పోషించాడు. వేదికపై అతన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. అప్పుడు రాముడి పాత్రలో నన్ను నేను ఊహించుకునేవాడిని' అని నవాజుద్దీన్ అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు. కాగా కళాశాల చదువు పూర్తి చేసిన తర్వాత, నవాజుద్దీన్ వడోదరలో కెమిస్ట్ గా పనిచేశాడు. అతను అక్కడ ఒక నాటకం కూడా చూశాడు. ఆ రాత్రి, నటుడు కావాలనే కల అతని మనసులో బలంగా నాటుకుంది.ఆ తరువాత, నవాజుద్దీన్ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో అడ్మిషన్ పొందాడు. దీంతో అతని ప్రయాణం ముంబై చేరుకుంది. ' నేను ముంబైకి వచ్చినప్పుడు, ప్రతిదీ ఎంత వేగంగా జరుగుతుందో చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ నగరం వేగానికి అలవాటు పడటానికి నాకు ఒక నెల సమయం పట్టింది. నేను ఈ వేగానికి ఎప్పటికీ అలవాటు పడలేనని అనుకున్నాను' అని అప్పటి అనుభవాలను గుర్తు తెచ్చుకున్నాడు నవాజుద్దీన్.




# విడుదల తేదీ ప్రకటించిన 'రానా నాయుడు' సీజన్ 2

టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ వెబ్ సిరీస్ రానా నాయుడు అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలయ్యి మంచి రికార్డు వ్యూస్ సాధించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అయితే ఈ సిరీస్‌కు సీజన్ 2 రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 టీజర్‌ను కూడా విడుదల చేసింది నెట్‌ఫ్లిక్స్. అయితే ఇప్పుడు తాజాగా విడుదల అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ వెబ్ సిరీస్‌ను జూన్ 13న నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. కొత్త సీజన్‌లో విలన్‌గా బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ నటించబోతుండగా.. కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహిస్తున్నాడు.



# 'వార్ 2' టీజర్‌కి సూపర్ రెస్పాన్స్
## అభిమానులకు ఎన్టీఆర్ కృతజ్ఞతలు

నేడు నందమూరి అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కావడంతో ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఆయన నటిస్తున్న వార్ 2 నుంచి చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ యూట్యూబ్‌తో పాటు ఇతర సోషల్ మీడియాలో దూసుకుపోతుంది. అయితే ఈ టీజర్‌కి వస్తున్న రెస్పాన్స్‌కి సంబంధించి తన అభిమానులకు జూనియర్ ఎన్టీఆర్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఒక నోట్ విడుదల చేశాడు. జూనియర్ ఎన్టీఆర్ తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తన సినీ ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, ఎప్పుడూ అభిమానులే ముందుగా గుర్తుకొస్తారని ఆయన అన్నారు. "నాకు నిరంతరం తోడుగా ఉండి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నా ప్రియమైన అభిమానులకు ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. 'వార్ 2' టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించడం పట్ల జూనియర్ ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. "వార్ 2 టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఆగస్టు 14న మీరందరూ సినిమాను చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆయన తెలిపారు. అలాగే, తన శ్రేయోభిలాషులు, మీడియా, చిత్ర పరిశ్రమలోని సహోద్యోగులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. "నా శ్రేయోభిలాషులందరికీ, మీడియాకు, చిత్ర పరిశ్రమలోని నా సహోద్యోగులకు మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు బిగ్ థాంక్యూ. ఎప్పటికీ కృతజ్ఞుడిని" అంటూ తన ప్రేమను తెలియజేశారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.



# తీవ్రమైన గాయాలతో రాశి ఖన్నా..

హీరోయిన్ రాశి ఖన్నా స్వల్పంగా గాయపడ్డారు. అందుకు సంబంధించిన ఫోటోలను ఆమె షేర్ చేశారు. ఒక సినిమా షూటింగ్‌లో కథ డిమాండ్ మేరకు చాలా రిస్క్ ఉన్న యాక్షన్ సీన్స్‌లో ఆమె పాల్గొన్నారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా 'ది సబర్మతి రిపోర్ట్'తో మెప్పించిన ఆమె 'ఫర్జీ2' వెబ్ సిరీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ఆమెకు గాయాలు అయినట్లు సమాచారం. గాయాలతో ఉన్న ఫోటోలు షేర్ చేసిన రాశి ఖన్నా ఇలా చెప్పుకొచ్చింది. 'ఒక్కోసారి కథ డిమాండ్ చేస్తే గాయలను కూడా లెక్కచేయకూడదు. ఈ క్రమంలో మీ గాయాలు కూడా ఒక్కోసారి మీ శరీరం, మీ శ్వాస మీద ప్రభావం చూపవచ్చు.' అంటూ పోస్ట్ చేసింది. షూటింగ్‌లో చిన్నచిన్న గాయాలైనట్లు రాశి ఖన్నా తెలిపింది. కాగా.. రాశీ ఖన్నా దాదాపు ఒక దశాబ్దం పాటు అనేక తెలుగు, తమిళ స్టార్ హీరోల చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. 2013లో హిందీ చిత్రం మద్రాస్ కేఫ్‌తో అరంగేట్రం చేసిన ముద్దుగుమ్మ.. ఆ తర్వాత సౌత్ సినిమాల్లోకి ప్రవేశించింది. ఎందుకంటే ఆమెకు హిందీలో కలిసి రాకపోవడంతో సౌత్‌వైపు అడుగులేసింది. అయితే 2022లో రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్‌నెస్ అనే సైకలాజికల్ క్రైమ్ సిరీస్‌తో హిందీ పరిశ్రమలో రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్‌తో కలిసి నటించింది. ప్రస్తుతం తెలుగులో తెలుసు కదా అనే చిత్రంలో కనిపించనుంది. ఇందులో సిద్ధు జొన్నలగడ్డ సరసన నటిస్తోంది. ఇందులో కేజీఎఫ్ భామ శ్రీనిధి శెట్టి కూడా హీరోయిన్‌గా చేయనుంది.

## సుమంత్ అనగనగా చిత్రానికి ప్రేక్షకులు ఫిదా..
# స్ట్రీమింగ్ మినిట్స్‌లో రికార్డ్ ఫీట్




టాలీవుడ్ యాక్టర్ సుమంత్ లీడ్ రోల్‌లో నటించిన ఈటీవీ విన్ ఒరిజినల్ చిత్రం అనగనగా సన్నీ సంజయ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో సుమంత్ వ్యాస్ సార్‌గా నటించాడు. అనగనగా మే 15న ప్రేక్షకుల ముందుకొచ్చిందని తెలిసిందే. ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. నిజాయితీతో కూడిన స్టోరీ టెల్లింగ్, సుమంత్ ఇతర సహాయ నటీనటుల మధ్య సాగే భావోద్వేగపూరిత సన్నివేశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కాగా ఈ చిత్రం అరుదైన మైల్‌స్టోన్‌ను చేరుకుంది. అనగనగా 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి సక్సెస్‌ఫుల్‌గా స్ట్రీమింగ్ అవుతోంది. కొత్తదనంతో కూడిన సినిమాలు చేసే విషయంలో ఎప్పుడూ ముందుండే సుమంత్ సరైన కథతో ప్రేక్షకుల ముందుకొచ్చి అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో కాజల్ చౌదరి హీరోయిన్‌గా నటించగా.. మాస్టర్ విహర్ష్, అవసరాల శ్రీనివాస్, అనుహాసన్, రాకేశ్ రాచకొండ ఇతర కీలక పాత్రల్లో

PUBLISHER, PRINTER &OWNED BY M PUSHPAVATHI H. NO:10-80/4,VIGNESHWARA COLONY, MARLU, MAHABUB NAGAR, TELANGANA -509001. PRINTED BY MYTHRI ART PRINTERS 10 DCC COMPLEX, MAHABUB NAGAR, TELANGANA.
EDITER : SRINIVAS PARREPATI H NO:6-1262,ROAD -20, PARVATHAPUR, MEDIPALLY, MEDCHAL -MALKAJGIRI, TELANGANA -500098, TELTEL/2016/69844, PH: 9010899869, GMAIL : telanganachethanam@gmail.coms